నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
సోమవారం 13 అక్టోబర్ 2025
వైఎస్ఆర్ కడప
పేజీలు - 08





# కొప్పర్తి పై.. ధనా ధన్




- 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్ అభివృద్ధి
- రూ.2,894.94 కోట్లతో ప్రత్యేక ప్రణాళిక
- హడ్కో నుంచి రూ.5 వేల కోట్ల రుణం
- ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధికి ప్రభుత్వం నిర్ణయం
- కొప్పర్తిపై అంతర్జాతీయ సంస్థల అసక్తి

**కడప బ్యూరో - మేజర్‌న్యూస్**

కొప్పర్తి పారిశ్రామిక వాడపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందించింది. ఓర్వకల్లుతో పాటు కొప్పర్తి అభివృద్ధికి హడ్కో, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి రూ.7,500 కోట్ల నిధులు సమీకరించాలని సంకల్పించింది. నిధులు విడుదల కాగానే కొప్పర్తిలోని 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్ ను రూ. 2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్లోని కొప్పర్తిపై జాతీయ, అంతర్జాతీయ సంస్థలు అసక్తి చూపుతున్నాయి. ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ ఎల్ఈడీ మానిటర్ల తయారీ యూనిట్‌ను ప్రారంభించింది. కొప్పర్తిపై పారిశ్రామిక రంగాల్లో వస్తున్న సానుకూల వాతవరణాన్ని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొంటోంది.

జిల్లాలోని కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్‌పై రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. ఓర్వకల్లు, పామూరుతో కలిపి రూ.7,949 కోట్లతో ఏపీఐఐసీ ద్వారా కొప్పర్తి పారిశ్రామికవాడను అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. దీనికోసం హడ్కో, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి రూ.7,500 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ఇటీవల జరిగిన క్యాబినెట్ మిగతా 2పేజీలో

**రూ.2,894.94 కోట్లతో అభివృద్ధి..**

కొప్పర్తి పారిశ్రామిక పార్కును సుమారు 5 వేల ఎకరాల్లో కేంద్ర భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని రాష్ట్రం ప్రతిపాదించింది. ఇందులో 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్‌ను ఏపీఐఐసీ ద్వారా రూ.2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొంత భాగాన్ని జాతీయ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పథకం, గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీల అభివృద్ధి పథకం కింద కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తోంది. అది పోనూ మిగిలిన విస్తీర్ణాన్ని ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీని కోసం ఏపీ స్టేట్ స్పెషల్ ప్రాజెక్ట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌పీడీసీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు



**కడప రిమ్స్. మేజర్‌న్యూస్:** కడప శిల్పారామంలో శనివారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను అలరించి అక్కటుకున్నాయి.కడప నగరానికి చెందిన సరేశ్వర్ డాన్స్ అకాడమీ విద్యార్థి, విద్యార్థినులు పల్లె జానపదాలు,శాస్త్రీయ నృత్యాలు,సినీ నృత్యాలతో మంత్రముగ్ధులను చేశారు. ప్రదర్శనలో "రాను రాను బొంబాయికి రాను","వస్తావా జానకి", ..వార్త 2వ పేజీలో

## ప్రేమించిన అమ్మాయి తల్లిదండ్రులు మందలించడంతో యువకుడు ఆత్మహత్య



**దువ్వూరు, మేజర్ న్యూస్ :** ప్రేమించిన అమ్మాయి, తల్లిదండ్రులు అబ్బాయిని మందలించడంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్నట్లు దువ్వూరు పోలీసులు తెలిపారు. వివరాలకెళితే ఆదివారం దువ్వూరు బార్డర్ నందు (చాగలమర్రి సమీపంలో) ఆళ్లగడ్డ మండలం యాదవాడ గ్రామానికి చెందిన అరుణ్ కుమార్ (19) ప్రేమించిన అమ్మాయి ..వార్త 2వ పేజీలో


## సమస్యలపై పోరాటానికి సిద్ధం...

2లో

## మంత్రిని కలిసిన .. ఎంఆర్ఎఫ్ నేతలు

- మైనారిటీ సబ్సిడీ రుణాలు, స్కాలర్షిప్, వక్ఫ్ బోర్డు పరిరక్షణపై చర్చ
- మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం
- ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం - మంత్రి ఎన్ఎండి.ఫరూఖ్

వేంపల్లి, మేజర్‌న్యూస్:




4లో

## మామిళ్లపల్లె జగనన్న కాలనీలో... ప్రజల కష్టాలు తీరేదెన్నడో..

పట్టించుకోని పాలకులు
పత్తా లేని నాయకులు
అర్జీలు బుట్టదాకలు

2లో

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్ :** కడప నగరానికి సమీపంలో ఉన్న మామిళ్లపల్లె పంచాయతీ పరిధిలోని జగనన్న కాలనీ వాసులు నరకయాతన అనుభవిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో దాదాపు 4,000 మందికి గృహ స్థలాలు కేటాయించగా, ప్రస్తుతం సుమారు 1,000 కుటుంబాలు అక్కడ నివసిస్తున్నాయి. కొన్ని కుటుంబాలు అప్పులు తెచ్చుకొని ఇళ్లు కట్టుకున్నప్పటికీ, అక్కడ మౌలిక సదుపాయాలు లేవనే చెప్పాలి.



# కొప్పర్తిపై ధనాధన్

## కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోండి

### జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు

**కడప - మేజర్‌న్యూస్:** మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించు కోవాలని జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయ వచ్చునన్నారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డి ఆర్ ఓ విజ్ఞప్తి చేశారు.

**నేడు కలెక్టరేట్ సభాభవన్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక..**

ఈనెల 13వ తేదీన సోమవారం వై ఎస్ ఆర్ కడప జిల్లాలో కలెక్టరేట్ సభాభవన్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. సమస్య పరిష్కారమైనప్పుడు ఫోన్‌కి మెసేజ్ వస్తుందని, అర్జీదారులు వారి ఫోన్ ను చెక్ చేసుకోవాలన్నారు. నోటీసులు, ఎండార్స్మెంట్ ను వాట్సఅప్ లో పంపిస్తున్నామని, ఎండార్స్మెంట్ బై రిజిస్టర్ పోస్ట్ మీరు ఇస్తున్న అడ్రస్ కు పంపిస్తున్నామన్నారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా దానిని పూరించాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావాలన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందల పట్టణం పార్నపల్లి రోడ్డు సమీపంలో నడిబొడ్డున కొలువై ఉన్న అంకాలమ్మ తల్లికి ఆదివారం ప్రత్యేక పూజలు ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం ఉదయాస్తమాన అమ్మవారికి పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, కుంకుమార్చన, తదితర పూజా కైకర్యాల అనంతరం పట్టు వస్త్రాలతో అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ భక్తి శ్రద్ధలతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకొని మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ప్రతి ఆదివారం ఆలయానికి వస్తున్నటువంటి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక చర్యలు ఏర్పాటు చేస్తూ జాగ్రత్తలు వహిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు ఎండోమెంట్ సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

(మొదటి పేజీ తరువాయి)




"ఇస్మార్ట్ శంకర్" రారా రామంటుంది వంటి ప్రసిద్ధ గీతాలకు నృత్యాలు ప్రేక్షకుల నుంచి చప్పట్లు కొట్టించాయి. ఈ కార్యక్రమాలు శిల్పారామం పరిపాలన అధికారి యస్. కృష్ణ ప్రసాద్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

## ప్రేమించిన అమ్మాయి తల్లిదండ్రులు మందలించడంతో యువకుడు ఆత్మహత్య

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులు మందలించడంతో ఉరి వేసుకుని చనిపోయాడు అని దువ్వూరు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రికి పోస్టుమార్టం తరలించినట్లు తెలిపారు. మృతుడు ఆళ్లగడ్డలోని అనంత డిగ్రీ కళాశాలలో బీకాం మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఈ మేరకు మృతుని తండ్రి అనోకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

సమావేశంలోనూ దీనిపై చర్చించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ప్రతిపాదనకు హడ్కో అంగీకరించి రూ.5వేల కోట్లు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు సమాచారం. ప్రధానంగా విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్‌కు అనుసంధానంగా ఉన్న కొప్పర్తి పారిశ్రామిక పార్కును సుమారు 5 వేల ఎకరాల్లో కేంద్ర భాగస్వామ్యంతో అభివృద్ధి చేయాలని రాష్ట్రం ప్రతిపాదించింది. ఇందులో 3,157 ఎకరాల్లోని ఉత్తర బ్లాక్‌ను ఏపీఐఐసీ ద్వారా రూ.2,894.94 కోట్లతో అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. కొంత భాగాన్ని జాతీయ పారిశ్రామిక కారిడార్ల అభివృద్ధి పథకం, గ్రీన్‌ఫీల్డ్ స్మార్ట్ సిటీల అభివృద్ధి పథకం కింద కేంద్ర నిధులతో అభివృద్ధి చేస్తోంది. అది పోనూ మిగిలిన విస్తీర్ణాన్ని ఏపీఐఐసీ ద్వారా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వ ఆలోచన. దీని కోసం ఏపీ స్టేట్ స్పెషల్ ప్రాజెక్ట్స్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీఎస్‌పీడీసీ)ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడలను కేంద్ర నిధులతో ఒక్కో దాన్ని రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలిచింది. ఈ పనులు పూర్తి చేసేందుకు కనీసం రెండేళ్లు పట్టే అవకాశం ఉంటుంది. ఆ తర్వాతే మళ్లీ కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. అప్పటి వరకు పరిశ్రమలకు ఆ భూములు కేటాయించడం సాధ్యం కాదు. ఈ దృష్ట్యా ఏపీఐఐసీ ద్వారా కొంత విస్తీర్ణాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొప్పర్తిపై పలు అంతర్జాతీయ సంస్థలు అసక్తి చూపుతున్నాయి. ఇటీవలే ప్రపంచ ప్రఖ్యాత ఎలక్ట్రానిక్స్, ఐటీ ఉత్పత్తుల తయారీ సంస్థ టెక్నోడోమ్ సంస్థ రూ.121 కోట్ల పెట్టుబడి పెట్టడంతో పాటు 300 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది. ఏటా 10 లక్షల టీవీలు, 10 లక్షల ఎల్ఈడి మానిటర్లు తయారు చేయడమే కాకుండా.. భవిష్యత్తులో ఫ్రిజ్‌లు, ఏసీలు, ఇతర గృహోపకరణాలను ఉత్పత్తి చేసేందుకు రూ.55 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. కొప్పర్తి ఇండస్ట్రియల్ హబ్ నార్త్ బ్లాక్ లో ప్రముఖ రెడీమేడ్ దుస్తుల తయారీ కంపెనీ టెక్సానా మాన్యుఫాక్చరింగ్ నూతన యూనిట్ ను ప్రారంభించింది. రూ.50 కోట్ల పెట్టుబడితో 2,100 మందికి ఉద్యోగాలు కల్పిస్తోంది.

ఈ నేపథ్యంలో కొప్పర్తిని వేగంగా అభివృద్ధి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ క్లస్టర్‌కు సంబంధించి ఇప్పటికే 96 శాతం భూముల సేకరణ పూర్తయింది. వాటిలో 1,890 ఎకరాలు పరిశ్రమలకు విక్రయించే అవకాశం ఉంటుందని అంచనా. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోంది.

## మామిళ్లపల్లె జగనన్న కాలనీలో ప్రజల కష్టాలు తీరెదెన్నడో..

(మొదటి పేజీ తరువాయి)



**వర్షం వచ్చిందా రోడ్డంతా గుంతలే.**

కాలనీకి ప్రధాన సదుపాయం కావాల్సిన రోడ్లు పూర్తిగా మట్టి రోడ్లే. ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు అడ్డంకి అవుతున్నాయి. వర్షాకాలంలో ఈ గుంతలు బురద గుంటలుగా మారి ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతోంది.

**వీధిదీపాల లేని కాలనీ- భయం నిండిన రాత్రులు**

రాత్రి వేళల్లో వీధిదీపాలు లేక పాములు, తేళ్ల భయంతో ప్రజలు బయట తిరగలేని పరిస్థితి పిల్లలు, వృద్ధులు రాత్రి బయటకి రావడం భయంకరంగా మారింది. దీనికి తోడు దొంగల బీబత్సమ్ చాలా సార్లు దొంగతనం జరిగింది అయినా ఏమి చేయలేని నిస్సహాయంగా ఉన్నామని వాపోతున్నారు.

**నీటి కోసం నానా ఇబ్బందులు**

కాలనీ ఏర్పడినప్పటి నుంచీ నీటి సమస్య తీవ్రంగా ఉంది. గతంలో కొంతవరకు మోటార్లు పనిచేసేవి, కానీ గత రెండేళ్లుగా మరమ్మత్తులు ఆగిపోయాయి. కొంతమంది వ్యక్తిగతంగా ఖర్చు చేసి మోటార్లు రిపేర్ చేయించుకుంటున్నారు. మరికొందరు ట్యాంకర్లపై ఆధారపడుతున్నారు. ఒక్కో ట్యాంకర్‌కు ?700 నుండి ?900 వసూలవుతుండగా, ఇందులో మోటార్ రిపేరు చేసే సిబ్బంది, ట్యాంకర్ యజమానుల చేతుల్లో నీటి దందా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.కొంత మంది తమ స్వంత డబ్బులతో మోటార్లు రిపేర్ చేసిన మోటార్లు కొద్ది రోజుల్లోనే దొంగల పాలవుతున్నాయన్న ఆవేదనను వారు వ్యక్తం చేస్తున్నారు.

**అసలు ఇది పంచాయతీ నా లేక కార్పొరేషన్ పరిధిలో ఉందా?**

ఇక్కడ ఉన్న పరిస్థితి అధికారులకు చాలా సార్లు విన్నవించడం జరిగిందని అయితే ఇది కార్పొరేషన్ పరిధి అని మండల అధికారులు, పంచాయతీ పరిధి అని కార్పొరేషన్ అధికారులు చెప్తున్నారని కష్టాలు తీర్చమని వేడుకుంటుంటే తమ పరిధి కాదని దోబూచులాడటం ప్రజలకు శాపంగా మారిందని చెప్తున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం - 'ఫండ్స్ లేవు' అనే సమాధానం**

ప్రజలు ఎన్నిసార్లు అధికారులను ఆశ్రయించినా, ప్రతిసారి "ఫండ్స్ లేవు, చేయలేము" అనే సమాధానమే వినాల్సి వస్తోందని దీని ఫలితంగా ఉన్న కొంత మంది ఇల్లు వదిలి వెళ్లిపోతున్నారని ఇలా ఉంటే కొద్ది రోజుల్లో పూర్తిగా ఖాళీ చేసి వెళ్ళిపోతారేమో అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

**స్మశానం ఎక్కడ?**

ఉన్న సమస్యలకు తోడు స్మశానం లేదని ఈ మధ్య కాలంలో కాలనీలో ఇద్దరు మరణించారని వారిని ఎక్కడ ఖననం చెయ్యాలో అర్థం కాలేదని ఎక్కడ పడితే అక్కడ ఖననం చెయ్యలేని పరిస్థితి ఇక్కడ బ్రతకడం కష్టమూ అలాగే చనిపోతే కష్టం అని ప్రజలు వేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు స్పందించి కాలనీ వాసుల కష్టాలు తీర్చాలని వేడుకుంటున్నారు.

## సమస్యలపై పోరాటానికి సిద్ధం

### నేడు రైతులతో చలో కడప కలెక్టరేట్ - బికెఎస్ జిల్లా కార్యదర్శి సుబ్బారెడ్డి



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల సమస్యల పరిష్కారం పంటల బీమా ఉల్లిరైతులకు నష్టపరిహారం తదితర వాటిపై సోమవారం కడపలో జరిగే నిరసన ర్యాలీకి రైతులు తరలి రావాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యదర్శి ఎన్ సుబ్బారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 10 గంటలకు కడప లోని జిల్లాపరిషత్ ప్రాంగణం సంధ్యా సర్కిల్ నుంచి రైతులతో ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి రైతు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు ప్రధానంగా ఇప్పటికే టెండర్ ప్రక్రియ పూర్తయి రెండేళ్లు దాటిన రాజోలి రిజర్వాయర్ నిర్మాణం పనులు జరగలేదన్నారు రైతులకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని తెలిపారు నత్త నడక సాగుతున్న గాలేరు నగరి కాలువల పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు కడప జిల్లాలో ఉల్లిధర పూర్తిగా పతనమైనందున ప్రభుత్వం ప్రకటించిననష్టపరిహారంహెక్టార్ కురూ50 వేలు వెంటనే చెల్లించాలన్నారు కుందూనదికి బనకచర్ల ఎస్కేప్ ఛానల్ నుండి కృష్ణా నది వరద నీటిని ఎక్కువగా విడుదల చేస్తున్నందున నదికి ఇరువైపులా ఉన్న భూములు ముంపుకు గురి అవుతున్నాయి అన్నారు నది పరివాహక రైతులకు నష్టపరిహారం చెల్లించాలన్నారు 23-2024 రబీ పంటల నష్టం బీమా పరిహారం మొత్తం చెల్లింపు చేయలేదన్నారు కేంద్ర ప్రభుత్వ వాటా చెల్లించినందున ఆ నష్టపరిహారం వచ్చిందన్నారు రాష్ట్ర ప్రభుత్వం వాటాను ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించి మిగిలిన నష్టపరిహార మొత్తాన్ని రైతులు అందేలా చూడాలన్నారు కష్టం చేస్తున్న రైతు శ్రమను గుర్తించి ప్రజలందరూ వారి న్యాయమైన సమస్యల పరిష్కారానికి చేస్తున్న పోరాటానికి సంఘీభావం తెలపాలన్నారు

## కూటమి ప్రభుత్వంతోనే మైనారిటీల అభివృద్ధి

### టిడిపి కన్వీనర్ రామమునిరెడ్డి



**వేంపల్లె. మేజర్‌న్యూస్:** టిడిపి కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మరోసారి మండల కన్వీనర్ గా నియమితులైన కన్వీనర్ రామమునిరెడ్డిని, మండల కార్యదర్శి తక్కెల షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అలాగే మైనార్టీ కన్వీనర్ తెలంగాణ వలి, టిడిపి పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, మండల కార్యదర్శి తక్కెల షరీఫ్ లను సత్కరించారు. కూటమి ప్రభుత్వం మైనారిటీల చెప్పిన ప్రతి హామీని నెరవేర్చుతుందని, పార్టీ ఎల్లవేళలా తమకు అండగా ఉంటుందని కన్వీనర్ రామమునిరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్పీఎస్ సభ్యులు మహబూబ్ బాషా, దర్బార్, కరిముల్లా, గౌస్ పీర్, రహీం, మహమ్మద్, డక్కారమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సబార్డినేటర్‌ఉద్యోగుల భద్రతకు కృషి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగభూషణం



**రాజుపాళెం, మేజర్‌న్యూస్:** మండల విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తున్న ఆఫీస్ సబార్డినేటర్ ఉద్యోగుల భద్రతకు వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నంద్యాల నాగభూషణం తెలిపారు. ఆదివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నమ్మ ఫంక్షన్ హాల్‌లో జరిగిన దశాబ్ద ఐక్యత భవిష్యత్తు పోరాట బహిరంగ సభలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా జేఏసీ సభ్యులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో సమాన పనికి సమాన వేతనం హెచ్ ఆర్ పాలసీ ఉద్యోగ భద్రతపై తదితర ప్రధాన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలుపుతామన్నారు యూనియన్ ద్వారా చేసిన సేవలు గుర్తింపుగా బహిరంగ సభలో నాగభూషణానికి జేఏసీ చైర్మన్ కాంతారావు గౌర సభ్యులు నాగేశ్వర రావు జనరల్‌కార్యదర్శి కళ్యాణి చేతుల మీదుగా మెమొంటో సత్కారం చేశారు.

## టిడిపి కూటమి, వైకాపా పార్టీలు రాష్ట్రానికి పట్టిన రాహు కేతువులు

### కూటమి పాలనలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తం

### రైతుల పరిస్థితి దయనీయం

### రాష్ట్రంలోశాంతి భద్రతల పరిస్థితి అధ్వాన్నం

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి



**బద్వేలు, మేజర్‌న్యూస్ :** అటు టిడిపి, వైకాపా, ఇటు కూటమి పార్టీలు రాష్ట్రానికి రాహుకేతువులుగా దాపురించాయని, దొందూ దొందే అని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యఅధికార ప్రతినిధి డాక్టర్ నరెడ్డి తులసి రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం బద్వేలులో మీడియా సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం గత ఐదు సంవత్సరాలలో రాష్ట్రాన్ని అప్పుల, అరాచక, మధ్య ,గంజాయి ,డ్రగ్ ఆంధ్ర ప్రదేశ్‌గా తయారుచేసిందన్నారు. ప్రస్తుతం టిడిపి కూటమి పాలనలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని తులసి రెడ్డి అన్నారు.రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తమైంది. రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. నానాటికి తీసి కట్టు నాగం బట్లు అన్నట్లు శాంతి భద్రతలు రోజురోజుకు క్షీణిస్తున్నాయి. ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పథకాల కింద రూ.6400 కోట్లు బకాయిలు ఉన్నాయి. కానీ ఇటీవల కేవలం రూ.400 కోట్లు మాత్రమే విడుదల చేయడం జరిగింది. ఇవ్వాల్సింది కొండంత, ఇచ్చింది గోరంత. దీనివలన అటు కళాశాల యాజమాన్యాలు, ఇటు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, కరెంటు బిల్లులు కట్టలేక, కళాశాలను నిర్వహించలేక కళాశాల యాజమాన్యాలు ఇబ్బంది పడుతున్నాయి. ఫీజు కడితేనే సర్టిఫికెట్ ఇస్తామని విద్యార్థుల మీద ఒత్తిడి తెస్తున్నాయి. దీనివలన విద్యార్థులు పై చదువులకు పోలేక, ఉద్యోగాన్వేషణ చేయలేక ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పెండింగ్ బకాయిలు 6400 కోట్ల రూపాయలను ఇక ఏమాత్రం ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. ఏ పంటకు కూడా గిట్టుబాటు ధర లభించడం లేదు. మిర్చి ,పొగాకు ,మామిడి, చీని, అరటి, టమోటా, ఉల్లి, పసుపు, బంతిపూలు, ఇలా ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదు. అడిగే వారు లేరు. కొనేవారు లేరు. ఈ పరిస్థితుల్లో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి. కానీ రోమ్ నగరం తగలబడి పోతూ ఉంటే నీరో చక్రవర్తి ఫిడేల్ వాయిస్తూ కూర్చున్నట్లుంది కూటమి ప్రభుత్వ వైఖరి. ఎక్కడ ఏ పంటను కొనింది లేదు. మరొకవైపు యూరియా కొరత .ఇంకొక వైపు రసాయనిక ఎరువుల ధరలు విపరీతంగా పెరిగాయి. రైతు ఏడ్చిన రాజ్యం ఎద్దు ఈడ్చని సేద్యం బాగు పడవు.కాంగ్రెస్ పాలనలో వ్యవసాయం పండుగ అనే వాతావరణం ఉండేది. కానీ నేడు దండుగ అనే వాతావరణం ఏర్పడింది .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ ఇంట్రవెన్షన్స్ స్కీమ్ ద్వారా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి నానాటికి తీసి కట్టు నాగం బట్లు అన్నట్లు తయారైంది. ఎక్కడ చూసినా హింసాత్మక సంఘటనలే. ఇటీవల ప్రొద్దుటూరులో తల్లిని గొంతు కోసి చంపిన తనయుడు. విజయవాడలో పిన్నిని చంపి ముక్కలుగా కోసి మురుగు కాలువలో పడేసిన వైనం. దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి కర్రల సమరంలో ఇద్దరు మృతి , వందమందికి పైగా గాయపడ్డారు. బాపట్ల జిల్లాలో మద్యం మత్తులో తల్లిని చంపిన కొడుకు, ప్రొద్దుటూరులో వడ్డీ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి హత్య, మదనపల్లెలో మద్యం మత్తులో తల్లి స్కూలుకు పోయే బిడ్డలను సంగటి కర్రతో బాధడం ,వారు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం ఇలాంటి వార్తలు నిత్య కృత్యమయ్యాయి .ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర, సంతోషాంధ్ర అనే పడికట్టు పదాలు మానుకొని విద్యారంగం మీద, వ్యవసాయ రంగం మీద ,శాంతి భద్రత మీద ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్యుతరాజు, బద్వేలు పట్టణ అధ్యక్షులు పగడాల నరసింహ ,బద్వేలు సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరాజు, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న , ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమిత ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న రెవెన్యూ అధికారులు..!

### ఒక ఎకరా తొమ్మిది సెంట్లు గ్రామకంఠంభూమిలో హెచ్చరిక బోర్డు

### ఆక్రమితదారునికి నోటీసులు జారీ చేసిన రెవెన్యూ సిబ్బంది

**బద్వేల్ మేజర్ న్యూస్ :** బద్వేల్ మండల పరిధిలో ప్రభుత్వ అధికారులఅనుమతులు లేకుండా ప్రభుత్వ భూమి ఆక్రమించుకునే వారిపై కొరడా జులిపిస్తున్న బద్వేల్ రెవెన్యూ అధికారులు. వివరాలోకి వెళితే బద్వేల్ మండలం చెన్నంపల్లె ,గ్రామ సర్వేనెంబర్ :1260/2,3, లో రెవెన్యూ భూమిలో ఒక ఎకరా తొమ్మిది గంటల గ్రామ ఖంఠం భూమిని ఆక్రమించు కున్నారని విషయం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నారు. ఆక్రమిత భూమిలో రెవెన్యూ అధికారుల హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. అదే విధంగా ఒక ఎకరా తొమ్మిది సెంట్లు గ్రామ కంఠం భూమి ఆక్రమించుకున్న వ్యక్తికి నోటీసులు ఇచ్చామని రెవెన్యూ అధికారులు తెలిపారు.



## కారు ప్రమాదంలో గాయపడ్డ హాల్ గంగాధర్ రెడ్డి

### ఫోన్లో పరామర్శించిన ఎంపీ అవినాష్ రెడ్డి

### మానవత్వం చాటుకున్న డి.ఎస్.పి మురళి నాయక్





**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ కాల్ గంగాధర్ రెడ్డి కారు ప్రమాదంలో గాయపడగా, గాయపడ్డ వారిని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ తన సొంత వాహనంలో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకోగా, హాల్ గంగాధర్ రెడ్డిని జిల్లా ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ఫోన్లో వివరాల తెలుసుకొని పరామర్శించారు. వివరాల్లోకి వెళితే పులివెందుల వైకాపా పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి తన సోదరులతో కలిసి వ్యక్తిగత పనుల నిమిత్తం కడప నుండి పులివెందులకు తిరుగు ప్రయాణంలో గొందిపల్లి పరిసర ప్రాంతాల్లో కారు అదుపుతప్పి ప్రమాదానికి గురయ్యారు. పులివెందుల డిఎస్పి మురళి నాయక్ వేంపల్లి పోలీస్ స్టేషన్ యొక్క రికార్డుల పరిశీలన మరియు స్టేషన్ సందర్శన నిమిత్తం వెళ్లి తిరిగి పులివెందులకు వస్తున్న క్రమంలో ప్రమాదాన్ని గమనించి తమ అధికారిక వాహనాన్ని ఆపి, ప్రమాదంలో గాయపడిన వారిని స్వయంగా వారి వాహనంలో ఎక్కించి, పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గాయపడినవారికి తక్షణ వైద్య సహాయం అందించేందుకు సంబంధిత వైద్య సిబ్బందికి డి.ఎస్.పి. గారు సూచనలు అందించి, అవసరమైన ప్రథమ చికిత్స అందించమని ఆదేశించారు. మెరుగైన వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా విషయం తెలుసుకున్న వైయస్ మనోహర్ రెడ్డి మరియు ఇతర వైకాపా నాయకులు గాయపడ్డ వారిని పరామర్శించారు. హాల్ గంగాధర్ రెడ్డిని జిల్లా ఎంపీ వైఎస్ఆర్ రెడ్డి ఫోన్లో పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించి ఓదార్చారు. గంగాధర్ రెడ్డిని పరామర్శించేందుకు కౌన్సిలర్లు కోడి రమణ, ఖాదర్, పురుషోత్తం డేనియల్ మహిళ కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న, వైసిపి నాయకులు ఓ రసూల్ వీరారెడ్డి పద్మనాభ రెడ్డి తోటంశెట్టి హరి బండల మురళి శ్రీరామ్ సుబ్బయ్య రమేష్ తదితరులు శ్రేయోభిలాషులు పరామర్శించారు

**ఫారం నెం. URC 2**

**కంపెనీల చట్టం, 2013 లోని అధ్యాయం XXI యొక్క పార్ట్ I కింద రిజిస్ట్రేషన్ గురించి నోటీసు ఇచ్చే ప్రకటన, కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధికారం) నియమాలు, 2014 లోని సెక్షన్ 374(B) మరియు నియమం 4(1) ప్రకారం)**

1. కంపెనీల చట్టం 2013 లోని సెక్షన్ 366 లోని సబ్-సెక్షన్ (2) ప్రకారం, దీని నుండి పదిహేను రోజుల తర్వాత కాని ఇకపై ముప్పై రోజుల గడువు ముగిసేలోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (CA), ICA ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5, IMT మనేసర్, డిస్ట్రిక్ట్ గుర్గావ్, హర్యానా-122050 లోని రిజిస్ట్రారుకు M/s.Siddartha Constructions ఒక భాగస్వామ్య సంస్థను కంపెనీల చట్టం 2013 లోని చాప్టర్ XXI యొక్క పార్ట్ I కింద, షేర్ల ద్వారా అనుకరించబడిన కంపెనీగా నమోదు చేయవచ్చు. ఇందుమూలంగా తెలియజేస్తున్నాము.
2. కంపెనీ యొక్క ప్రధాన యొక్క ప్రధాన లక్ష్యాలు కింది విధంగా ఉన్నాయి:
   రోడ్డు పనులు, కాలువ పనులు, భవనాల నిర్మాణం, వంతెనలు మరియు రైలు పనులు మొదలైన నిర్మాణ స్వభావం గల అన్ని రకాల కాంట్రాక్టు పనుల వ్యాపారాన్ని మరియు అనుబంధ స్వభావం గల మరియు భాగస్వాములు ఎప్పటికప్పుడు అంగీకరించే ఇతర వ్యాపారాలను కొనసాగించడం.
3. ప్రతిపాదిత కంపెనీ యొక్క ముసాయిదా మెమొరాండమ్, మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్ కాపీని H.No. 4-14-44-4, కడప, మెయిన్ రోడ్, పులివెందుల, YSR కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్-516390 వద్ద ఉన్న కార్యాలయంలో తనిఖీ చేయవచ్చు.
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC) ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA). ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5. IMT మనేసర్, డిస్ట్రిక్ట్ గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్-122050 వద్ద ఉన్న రిజిస్ట్రార్‌కు ఈ నోటిఫికేషన్ ప్రచురించబడిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు, దాని రిజిస్టర్డ్ కార్యాలయంలో కంపెనీకి కాపీని అందజేయడం ద్వారా లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చు.

2025 సెప్టెంబర్ 19వ తేదీ.

దరఖాస్తుదారుల పేర్లు:

Sd/-
సిద్ధారెడ్డి తుమ్మల

Sd/-
శ్రీ సుధ తుమ్మల

# విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్ 2025 విద్యుత్ రంగాన్ని ప్రైవేటు కంపెనీలకు అప్పగించే కుట్ర

## ఎపి ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించాలంటూ ఏపి ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) డిమాండ్




**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడులో ఏపీ ఎలక్ట్రిక్ సిటీ స్టాప్ అండ్ వర్కర్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రూపొందించిన విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్ 2025 విద్యుత్ రంగాన్ని పూర్తిగా ప్రైవేటు కంపెనీల చేతుల్లోకి నెట్టివేసే ప్రమాదకరమైన ప్రయత్నమని ఏపీ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కె. బ్రహ్మానందరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఓ ప్రకటనలో మాట్లాడుతూ, ఈ ముసాయిదాను కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలకు అభిప్రాయాల కోసం పంపిందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని బహిరంగంగా వ్యతిరేకించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. ఈ బిల్ పార్లమెంటులో ఆమోదం పొంది చట్టముగా మారితే ప్రభుత్వ విద్యుత్ సంస్థలు నాశనమవడం ఖాయమని హెచ్చరించారు.“ఒకే ప్రాంతంలో ప్రభుత్వ డిస్కామ్‌లతో పాటు ప్రైవేటు పంపిణీ కంపెనీలకు అవకాశం కల్పించడం అనేది విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు తలుపులు తెరచినట్లే,” అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వినియోగదారులు తాత్కాలికంగా ఆకర్షణీయమైన ఆఫర్లతో ప్రైవేటు కంపెనీల వైపు మొగ్గుతారని, ఫలితంగా ప్రభుత్వ డిస్కామ్‌లు నష్టాల్లో కూరుకుపోయి చివరికి మూతపడే పరిస్థితి వస్తుందని ఆయన హెచ్చరించారు.“ఇది టెలికాం రంగంలో చూసిన దానికంటే భయంకరమైన దృశ్యం అవుతుంది. మొదట్లో ఉచిత సేవలతో ప్రజలను ఆకర్షించిన ప్రైవేటు కంపెనీలు బిఎస్ఎన్ఎల్‌ను ఎలా నాశనం చేశాయో అదే స్క్రిప్ట్ విద్యుత్ రంగంలో పునరావృతం కానుంది,” అని కె. బ్రహ్మానందరెడ్డి వ్యాఖ్యానించారు.ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ విద్యుత్ సంస్థల లైన్లు, స్టేషన్లు, మౌలిక సదుపాయాలను ప్రైవేటు కంపెనీలు ఎలాంటి పెట్టుబడి లేకుండా వాడుకునేలా ఈ ముసాయిదా అనుమతిస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. “భారత ప్రజల రక్తమాంసాలతో కట్టిన ప్రభుత్వ విద్యుత్ ఆస్తులను నేడు ప్రైవేటు కంపెనీలకు వాడుకోవడానికి ఇవ్వడం దారుణం. తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభం పొందాలనే లాభదోపిడీ ధోరణి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది,” అని మండిపడ్డారు.స్మార్ట్ మీటర్ల పేరుతో ఇప్పటికే వినియోగదారులపై భారాలు మోపుతున్న పరిస్థితిలో, ఒక ప్రాంతంలో బహుళ పంపిణీ సంస్థలు వస్తే గందరగోళం, అన్యాయం మరింత పెరుగుతుందని చెప్పారు. “ఈ బిల్ వల్ల ప్రభుత్వ విద్యుత్ సంస్థలు బలహీనపడతాయి, ఉద్యోగుల భద్రత దెబ్బతింటుంది, సేవా దృక్పథం లాభదృష్టిగా మారుతుంది,” అని ఆయన పేర్కొన్నారు.క్రమంగా క్రాస్ సబ్సిడీలను తొలగించే నిబంధన వల్ల తక్కువ ఆదాయం కలిగిన కుటుంబాలు, రైతులు, గ్రామీణ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. పెద్ద పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులకు మాత్రం లాభం చేకూరుతుందని, కానీ ఇళ్ల టారిఫ్‌లు, వ్యవసాయ టారిఫ్‌లు పెరగడం వల్ల ప్రజలు, రైతులు తీవ్రమైన భారాన్ని భరించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.“ఒక మెగావాట్‌కి మించి విద్యుత్ వినియోగించే హెచ్‌టీ వినియోగదారులు ‘ఓపెన్ యాక్సెస్’ పేరుతో ప్రభుత్వ డిస్కామ్‌లను వదిలి ప్రైవేటు కంపెనీల వద్దకు వెళితే, సాధారణ వినియోగదారులపై విద్యుత్ ఛార్జీల భారం మరింతగా పడుతుంది. ఇది ప్రజలకూ, ఉద్యోగులకూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకూ ఘోర నష్టం చేస్తుంది,” అని ఆయన హెచ్చరించారు.ఈ విధంగా ప్రజల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ఈ విద్యుత్ చట్ట సవరణ ముసాయిదా బిల్ 2025ను రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం గళమెత్తి వ్యతిరేకించాలని బ్రహ్మానందరెడ్డి, నవీన్, మహేష్ గారు డిమాండ్ చేశారు. ఆయన స్పష్టం చేశారు “విద్యుత్ రంగాన్ని ప్రైవేటు కార్పొరేట్ల బానిసగా మార్చే ప్రయత్నాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించం. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల తరఫున బహిరంగంగా వ్యతిరేకించాలి. లేదంటే ప్రజా ఉద్యమం తప్పద” అని తీవ్ర హెచ్చరిక జారీ చేశారు.

# ఉచిత గుండె చికిత్స వైద్య శిబిరానికి విశేష స్పందన



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న దారుల్ ఉలూమ్ రహమానీయ మసీదు ఆవరణంలో చేపట్టిన ఉచిత గుండె వైద్య శిబిరానికి రోగుల నుండి విశేష స్పందన లభించినట్లు మదరాసా ప్రతినిధులు తెలిపారు. ఆదివారం చెన్నైకు చెందిన ఆక్సిమెండ్ హాస్పిటల్ సహకారంతో దారుల్ ఉలూమ్ రహమానీయ మదరాసా ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. దీంతో ఆక్సిమెండ్ హాస్పిటల్ కు చెందిన గుండె వైద్యులు ఆయాజ్ అక్బర్, సామా అక్బర్ లు రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఉదయం 9 గంటల నుండి 4 గంటల వరకు ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 250 మంది రోగులు వచ్చి పరీక్షలు చేయించుకున్నారు. రక్త, బిపి, ఇసిజి, ఎకో పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్సిమెండ్ హాస్పిటల్ సిబ్బంది, మదరాసా కమిటీ ప్రతినిధులు, మదరసా విద్యార్థులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై అవగాహన

## – ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత



**వేంపల్లె మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ బాలికల దినోత్సవంపై విధ్యార్థులకు అవగాహన కల్పించినట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ డా.స్వర్ణలత అన్నారు. స్థానిక బాలికల సంక్షేమ వసతి గృహంలో ఆమె మాట్లాడుతూ బాలికలు ఎదుర్కొంటున్న విద్య, పోషకాహారం, బాల్య వివాహాలు, వైద్యం, చట్టపరమైన హక్కుల గురించి వివరించారు. అలాగే వ్యాసరచన పోటీలు నిర్వహించారు.కార్య క్రమంలో సూపర్వైజర్ సుభద్రమ్మ, హాస్టల్ వార్డెన్ సుజాత పాల్గొన్నారు.

# పెన్షన్‌లో సంస్కరణలకు స్వస్తి చెప్పాలి

**– డిసెంబర్ 10న చలో ఢిల్లీ. – పెన్షన్ హక్కుగా ప్రభుత్వాలు గుర్తించాలి – వ్యాలిడేషన్ ఆఫ్ పెన్షన్ రూల్ రద్దు చేయాలి. – జిల్లా సదస్సులో పెన్షనర్స్ అసోసియేషన్ అఖిలభారత నాయకులు ఎం జనార్దన్ రెడ్డి పిలుపు**




**కడప సిటీ మేజర్‌న్యూస్ :** ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై జిల్లా సదస్సు ఎన్ రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఆదివారం జరిగింది.ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా పెన్షనర్స్ అసోసియేషన్ అఖిలభారత కోఆర్డినేషన్ కమిటీ నాయకులు ఎం జనార్దన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో పెన్షన్ దారులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటుంటే మరోపక్క సంస్కరణలు తీసుకువచ్చి పెన్షన్ సౌకర్యాలపై దెబ్బ కొట్టే విధంగా పెన్షన్లను విభజించే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రలు పన్నుతున్నాయని ఆయన ధ్వజమెత్తారు . దేశ అత్యున్నత న్యాయస్థానం పెన్షన్ బిక్ష కాదు, ఒక హక్కు అని గతంలో తేల్చి చెప్పినా కూడా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి దయ దక్షిణాలకొద్దీ పెన్షన్ ఇస్తున్నట్లు భావించి పెన్షన్ రూపకల్పనలు చేసి మోసాలకు పాల్పడుతున్నాయని ఆయన తెలిపారు. హయ్యర్ పెన్షన్ అమలులో వస్తున్న ఇబ్బందులను తొలగించి సత్వరమే లబ్ధిదారులకు హయ్యర్ పెన్షన్ అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు త్వరలో పిఆర్సి ని అమలు చేసి డీఏ లను విడుదల చేయాలని ఆయన అన్నారు పెన్షన్ హక్కుగా ప్రభుత్వం గుర్తించాలని ఆయన తెలిపారు దీనిపై న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పును గౌరవించాలని ఆయన కోరారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న నేపథ్యంలో కనీసం పెన్షన్ రూ 9,000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓ పి ఎస్ ని రద్దుచేసి సిపిఎస్ పేరిట అనేక కొత్త పేర్లతో పెన్షన్స్ స్కీములు తీసుకొచ్చి ఉన్న పెన్షన్ వ్యవస్థ చిన్నాభిన్నం చేసి ఉద్యోగులు కార్మికులకు రిటైర్డ్ అయిన తర్వాత స్వేచ్ఛగా జీవించే హక్కును హరించుచున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వాలు బాధ్యతగా ఉండాలని ఆయన తెలిపారు. పెన్షన్లను విభజించే విధంగా రిటైర్మెంట్ తేదీని బట్టి పెన్షన్ విభజించే వాలిడేషన్ ఆఫ్ పెన్షన్ రూల్ రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. పెన్షన్ దారులు ఎదుర్కొంటున్న సమస్యలపై డిసెంబర్ 10 న చలో ఢిల్లీ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ జిల్లా సదస్సులో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే సత్తిరాజు రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి జిల్లా ఎన్జీవో మాజీ నాయకులు రామ్మూర్తి నాయుడు, కళ్యాణ్ సుధాకర్ హరిచంద్ర రెడ్డి వెంకటేశ్వర్లు బాల భయన్న , సుధాకర్, ఏ. రామ లక్ష్మణ రావు జిల్లా నలుమూలల నుండి పెన్షన్ దారులు పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన ఎంఆర్ఎఫ్ నేతలు

**– మైనారిటీ సబ్సిడీ రుణాలు, స్కాలర్షిప్, వక్ఫ్ బోర్డు పరిరక్షణపై చర్చ – మైనారిటీలకు అండగా కూటమి ప్రభుత్వం – ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాం – మంత్రి ఎన్ఎండి.ఫరూఖ్**

**వేంపల్లె మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ, న్యాయశాఖల మంత్రి ఫరూఖ్ ని మైనారిటీ రైట్స్ ఫోరం(ఎంఆర్ఎఫ్) నేతలు కలిశారు. ఆదివారం నంద్యాలలోని మంత్రి కార్యాలయంలో ఎంఆర్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్.దస్తగిరి, అధికార ప్రతినిధి డా. షేక్ ఇబ్రహీం లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ముస్లిం మైనార్టీలకు సంబంధించి సబ్సిడీ రుణాలు, పేద విద్యార్థులకు స్కాలర్షిప్, వక్ఫ్ బోర్డు భూముల పరిరక్షణ, స్థలాల సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్చించారు. అలాగే వేంపల్లె ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాలకు సంబంధించిన విద్యార్థినుల ప్రొటెక్షన్, కళాశాల డెవలప్మెంట్ అంశాలను కూడా ప్రస్తావించారు. అంతేకాకుండా కడప టౌనులో అమీన్ పీర్ దర్గా(పెద్ద దర్గా)వక్ఫ్ బోర్డు పరిధిలో ఉందని, దర్గాకు సంబంధించి ఏ ఉత్సవమైన వక్ఫ్ బోర్డు అనుమతితో జరగాలని కోరారు. ఇదివరకు ఇతరులు వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా ఉరుసు ఉత్సవాన్ని నిర్వహించి అందినంతా దోచుకుతిన్నట్లు ఆరోపించారు. ఉరుసు ఉత్సవాలు బహిరంగా టెండర్లు ఏర్పాటు చేసి, అనుమతి పొందినవారికి కేటాయించాలని, వక్ఫ్ బోర్డు ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేయాలని మంత్రిని వారు విన్నవించారు. దీంతో సానుకూలంగా స్పందించిన మంత్రి అందుకు తగిన చర్యలు తీసుకుంటామని, ఆయా సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఎల్లవేళలా ముస్లిం మైనార్టీలకు అండగా నిలుస్తోందన్నారు. అలాగే ఇచ్చిన ప్రతి హామీపై తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి వెల్లడించారు.



ఈ కార్యక్రమంలో ముస్లిం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి మౌలానా జాకీర్, ఆళ్లగడ్డ ముస్లిం జేఏసీ కన్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్రఫ్ అలీఖాన్, సల్ఫియా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రటరీ సయ్యద్ అన్వర్, ఆల్ ఇండియా ముస్లిం సేవా సమితి చాంద్ బాష, మైనారిటీ వెల్ఫేర్ ఫెడరేషన్ అధ్యక్షుడు ఇబ్రహీం, అడ్వైజర్ మస్తాన్ వల్లి, మైనారిటీ రైట్స్ ఫోరం నాయకులు గౌసుల్లా, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మాధవి



**కడప రూరల్ మేజర్‌న్యూస్ :** కడప నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధ పడుతూ, వైద్యం చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ, 48,265 విలువైన చెక్కులను ఆదివారం ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి ఆమె నివాసంలో లబ్ధిదారులకు నేరుగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పేదలను ఆదుకునేందుకు కట్టుబడి ఉందన్నారు. సీఎం చంద్రబాబు ప్రజాహిత పాలన వల్లే ఈ సహాయం తక్షణమే అందు బాటులోకి వచ్చిందని చెప్పారు.

# 24 మంది ఎస్సారైటీ విద్యార్థులకు ఉద్యోగాలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని లింగాపురం గ్రామంలో వున్న సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో బెంగళూరు కు చెందిన ప్రముఖ సంస్థ ఆల్ డిజి టెక్ లిమిటెడ్ వారు శనివారం, ఆదివారం బీటెక్ అన్ని బ్రాంచ్ ల ఫైనలియర్ విద్యార్థులకు ఎక్స్యూటివ్ సపోర్ట్ ఆఫీసర్ ఉద్యోగాలకు నిర్వహించిన ప్రాంగణ ఎంపిక లలో సీఎస్ఈ బ్రాంచ్ నందు 17 మంది, ఈసిఈ లో 5 మంది, ఈఈఈ నుంచి ఇద్దరు మొత్తం 24 మంది ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపిక అయిన వారికి ఏడాదికి 2.6 లక్షల వేతనంతో పాటు ఇన్సెంటివ్లు ఇవ్వబడుతాయని టీ. పి. ఓ. సునీల్ చెప్పారు. ఈ సందర్భంగా చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ వీర కుమార్ రెడ్డి, కరస్పాండ్ వీర కళ్యాణ్ రెడ్డి. వైస్ ప్రిన్సిపల్ డా.ఏ.వెంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డి లు అభినందించారు.


# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్ధానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో కుంభం సురేష్ అనే వ్యక్తి రైలు ప్రమాదంలో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు రాకపోవడంతో పోలీసు సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ని సంప్రదించగా వారు వెంటనే స్పందించి ఆదివారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ అహమ్మద్ హుస్సేన్, ట్రెజరర్ భార్గవ్ సాయి, నవీన్, బాల మురళీ, బ్రహ్మయ్య, కృప ఆగ్ని షారూన్ ట్రస్ట్ సభ్యులు మైఖేల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వధూవరుల చేతిలో కొబ్బరిబోండమే ఎందుకు ఉంచుతారు

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** పెళ్లిలో వధూవరుల చేతుల్లో కొబ్బరి బోండాం పెట్టడం అనేది తెలుగు సంప్రదాయ వివాహాల్లో ఒక ముఖ్యమైన ఆచారం. దీని వెనుక కేవలం ఆచారం మాత్రమే కాకుండా, కొన్ని లోతైన అంతరార్థాలు, ప్రయోజనాలు కూడా ఉన్నాయి. ఇప్పట్లో కొందరు ఈ కొబ్బరి బోండంకు వివిధ రకాల అలంకరణలు చేసి ముస్తాబుచేస్తున్నారు. ఇది ఎంతవరకు కరెక్ట్, అసలు ఈ సంప్రదాయం ఎందుకు? పెళ్లి తర్వాత ఈ కొబ్బరి బోండంను ఏం చేస్తారు, అనే విషయాలు ఎప్పుడైనా ఆలోచించారా? కొబ్బరికాయను హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రమైనదిగా, శుద్ధికి చిహ్నంగా భావిస్తారు. కొబ్బరికాయ లోపల ఉండే నీరు స్వచ్ఛంగా, నిర్మలంగా ఉంటుంది. ఇది కొత్తగా వివాహ బంధంలోకి అడుగు పెడుతున్న వధూవరుల మనసులు స్వచ్ఛంగా, స్వార్థం లేకుండా ఉండాలని సూచిస్తుంది. వారి కొత్త జీవితం పవిత్రంగా, స్వచ్ఛంగా సాగాలని ఆశీర్వదించినట్లు. కొబ్బరికాయను త్రిమూర్తులకు (బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు) ప్రతీకగా భావించే ఆచారం కూడా ఉంది. కొబ్బరికాయపై ఉండే మూడు కళ్ళను ఈ త్రిమూర్తుల రూపంగా చూస్తారు. ఇది దైవ సాక్షిగా వివాహం జరుగుతోందని, కొత్త దంపతులపై దేవతల ఆశీస్సులు ఉంటాయని సూచిస్తుంది. కొబ్బరికాయ సంపూర్ణతకు, ఫలవంతానికి ప్రతీక. ఇది బయట గట్టిగా, లోపల స్వచ్ఛమైన నీటితో చివరకు కొబ్బరి ముక్కలో ఉంటుంది. ఇది భార్యాభర్తలు జీవితంలో అన్ని దశలను (సంతోషాలు, కష్టాలు) కలిసి ఎదుర్కొని, వారి బంధం సంపూర్ణంగా, బలమైనదిగా ఉండాలని సూచిస్తుంది. అలాగే, వారికి మంచి సంతానం కలగాలని, వారి వంశం వృద్ధి చెందాలని కూడా ఇది ఆశీర్వదిస్తుంది. కొబ్బరికాయ తనలోని నీటిని, కొబ్బరిని పూర్తిగా త్యాగం చేస్తుంది. ఇది కొత్తగా ఏర్పడిన కుటుంబంలో నిస్వార్థ సేవ, త్యాగం, సహకారం ఉ ండాలని తెలియజేస్తుంది. భార్యాభర్తలు ఒకరికొకరు నిస్వార్థంగా సేవ చేసుకుంటూ, త్యాగబుద్ధితో ఉండాలని కోరుకుంటారు. కొబ్బరికాయను సంపద, సమృద్ధికి చిహ్నంగా కూడా భావిస్తారు. వధూవరుల చేతుల్లో కొబ్బరి బోండాం పెట్టడం వల్ల వారి జీవితంలో ఎల్లప్పుడూ సమృద్ధి, ఐశ్వర్యం ఉండాలని కోరుకున్నట్లు. కొబ్బరిచెట్టు చాలా దృఢంగా, స్థిరంగా ఉంటుంది. ఇది జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొని, వారి బంధాన్ని దృఢంగా నిలబెట్టుకోవాలని గుర్తు చేస్తుంది. దీని వెనక ప్రధాన ఉద్దేశం వారి కొత్త జీవితం సవిత్రంగా, సమృ



ద్ధిగా, నిస్వార్థ సేవతో నిండి, ఆశీర్వ దించబడాలి అని కోరుకోవడం. కొన్ని ప్రాంతాల్లో, వివాహ వేడుక పూర్తయిన తర్వాత వధూవరులు ఇద్దరూ కలిసి ఆ కొబ్బరి బోండాంను దగ్గర్లోని ప్రవహించే నీటిలో (నది, కాలువ) వదులుతారు. ఇది తమ శుభకార్యానికి ఆటంకాలు లేకుండా పూర్తయినందుకు దైవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, దంపతులకు శుభం కలగాలని కోరుతూ చేస్తారు. వారి దాంపత్య జీవితం సాఫీగా, నిరాటంకంగా సాగాలని కోరుకోవడానికి ప్రతీక. మరికొన్ని కుటుంబాలు వీటిని ఇంట్లోనే భద్రపరుస్తారు. పచ్చని తాజా కొబ్బరి బోండాంపై పసుపు, కుంకుమ బొట్లు పెట్టి, చుట్టూ చిన్న పూల దండ చుట్టడం అనేది సాధారణంగా అనుసరించే పద్ధతి. పెళ్లి వేడుకల్లో ప్రతిదీ అందంగా కనిపించాలని కోరుకునేవారు కొబ్బరి బోండాంను కూడా పూలు, రిబ్బన్లు, చిన్న అద్దాలు లేదా గ్లిట్టర్లతో అలంకరిస్తుంటారు. కొంతమంది సంప్రదాయవాదులు మాత్రం కొబ్బరి బోండాం సహజత్వాన్ని మార్చకూడదని, దానిని అలంకరించకుండానే శు భప్రదంగా భావిస్తారు. కొబ్బరికాయ దైవత్వానికి ప్రతీక కాబట్టి, దానిని కృత్రిమ అలంకరణలతోకప్పడం సరికాదు అని నమ్ముతారు

# గడియారం వారి విగ్రహ ఏర్పాటు అభినందనీయం - ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** గడియారం వారి విగ్రహ ఏర్పాటు వలన నేటి తరానికి ఆయన చరిత్ర తెలుస్తుందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక వైఎంఆర్ కాలనీలోని మున్సిపల్ పార్క్ నందు గడియారం వెంకట శేష శాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను మున్సిపల్ హైస్కూల్ లో చదువుకునే రోజుల్లో గడియారం వెంకట శేష శాస్త్రి తమకు తెలుగు భోదించే వారని, ఆయన కుమారుడు తమకు పిఈటి అని, వెంకట శేష శర్మ దగ్గర తాను విద్యనభ్యసించడం, ఆయన విగ్రహావిష్కరణ చేయటం ఆనందకరమని వివరించారు. బ్రిటిష్ వారి పాలనలో దేశ స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా శివాజీ మహరాజ్ పై శర్మ రాసిన శివ భారతం ఆంగ్లేయుల పై శివాజీ వీర గాథ అని గుర్తు చేశారు. కాస్త ఆలస్యమైనా నేటికి శర్మ విగ్రహావిష్కరణ జరగడం ఆనందకరమన్నారు. అనంతరం శివభారతి విద్యా పీఠం ఆధ్వర్యంలో విద్యార్థులకు గోరక్షణ నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలైన తల్సీమా (9వ తరగతి, వైవిఎస్ స్కూల్), ఫాహీనా (8వ తరగతి, రమణమహర్షి స్కూల్), వైష్ణవి (8వ తరగతి, రమణమహర్షి స్కూల్) లకు 3116, 2116, 1116 తొలి, రెండవ, మూడవ బహుమతి క్రింద అందజేయడం తో పాటు కన్సొలేషన్ బహుమతులు 5 మంది విద్యార్థులకు, పాల్గొన్న వారికి కూడా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, శివభారతి విద్యా పీఠము చైర్మన్



గడియారం నాగేశ్వర శర్మ, శివ భారతి విద్యాపీఠం సెక్రెటరీ గడియారం వేంకటశేష శర్మ, ప్రాసమణి బిరుదాంకితులు అన్నదాత సుబ్రమణ్య శర్మ, ఉపాధ్యాయుల సంఘం నాయకులు శ్రీ ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి, ప్రముఖ వాణిజ్య వేత్త కామరాజు దండపాణి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు మారెళ్ళ మల్లికార్జున రావు, జమ్మల మడుగు గడియారం సాహితీ పీఠం అధ్యక్షులు డాక్టర్ యం.ఎల్.నారాయణ రెడ్డి, కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, పండితులు, ప్రజలు పాల్గొన్నారు.

# దువ్వూరులో ఘనంగా ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలు

**– ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల కలిగిన సంస్థ ఆర్ఎస్ఎస్ – చౌడూరు ఈశ్వరరెడ్డి – సమరతాసేవ రాయలసీమ జోనల్**

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** ఆర్ఎస్ఎస్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్ఎస్ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆదివారం పాత దువ్వూరు కోదండ రామస్వామి ఆలయంలో విజయదశమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఉపాధ్యాయులు సూరే క్రిష్ణయ్య, ముఖ్య వక్తగా చౌడూరు ఈశ్వర్ రెడ్డి, (సమరతాసేవా రాయలసీమ జోనల్) ఉపన్యాసించారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు మండల లోని సంఘ మండలంలో అన్ని పంచాయతీల నుండి సుమారు 140 మంది గణవేశంతో, మొత్తం 140 మంది హిందూ బంధువులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వక్త చౌడూరు ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నేడు సమాజానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్తల ప్రాధాన్యత వారి అవసరాన్ని తెలియజేశారు, 100 సంవత్సరాల ఆర్ఎస్ఎస్ ప్రస్తానాన్ని తెలియజేస్తూ నాడు పాకిస్తాన్ యుద్ధంలో సహకరించిన ఘనత ఆర్ఎస్ఎస్ అని ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన సంస్థ ఆర్ఎస్ఎస్ అని, నాడు భారత దేశ యుద్ధంలోనూ, దివిసీమ విపత్తులోనూ, సేవా కార్యక్రమాలు చేసిన ఘనత ఆర్ఎస్ఎస్ అని ఆర్ఎస్ఎస్ అంటే వ్యక్తి నిర్మాణమని, మతతత్వం కాదని రెడీ ఫర్ సెల్ఫ్ సర్వీస్ అని ఆర్ఎస్ఎస్ అంటే నేటి భారతీయ ధర్మాన్ని నిలిపేందుకు కృషిచేసిన సంస్థ అని తెలియజేశారు. దీనిని కొందరు తప్పుదారులు పట్టిస్తూ తప్పుగా ప్రస్తావిస్తూ బురద చల్లుతున్నారని అన్నారు. వారి ఉనికికి ప్రమాదం ఏర్పడు తుందనే



ఉద్దేశంతో ఆర్ఎస్ఎస్ ను వివిధ రకాలుగా విమర్శిస్తున్నారని దాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ప్రతి కార్యకర్త తన పని ద్వారా చూపించాలని అయన తెలియజేశారు. ఆర్ఎస్ఎస్ ఆవిర్భావం వల్ల భారతీయు లందరినీ మంచి కార్యకర్తలను తయారు చేసిందని ఆర్ఎస్ఎస్ ద్వారా ఈ రోజు సమాజంలో వ్యక్తి నిర్మాణం జరిగిందని ఇటువంటి సంస్థను మన మందరము నడిపించాల్సిన అవసరం ఉందని 40 లక్షల మంది కార్యకర్తలతో ఉన్న ఆర్ఎస్ఎస్ను కోటి మంది కార్యకర్తలను చూడాలని కోరిక ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు సంఘ సేవకులు మరియు హిందూ బంధువులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల సమస్యలపై ఈనెల 15న సమ్మెలోకి

**విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వాలి - సమయపాలన లేని విద్యుత్ కోతలు. నిద్ర వ్యవస్థలో కూటమి ప్రభుత్వం సిపిఐ ఎం ఎల్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్. ఎస్ చంద్రశేఖర్. ఎద్దేవ.?**

**కడప ఎడుకేషన్ మేజర్‌న్యూస్ :** ఈనెల 15వ తేదీ నుండి సమ్మెలోకి పోతామంటున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి నాణ్యమైన విద్యుత్తును ఇవ్వాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎంఎల్ లేబరేషన్ జిల్లా స్టాండింగ్ కమిటీ మెంబర్ ఎస్ చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. ఆదివారం విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి న్యాయమైన డిమాండ్ తీర్చాలని ఆ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయని రైతులకు సరిపడా విద్యుత్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారని వేలాపాల లేకుండా విద్యుత్ కోతలు పెరిగిపోయాయని చిన్నపాటి వర్షానికి గంటల తరబడి విద్యుత్ కోతలు ఉండడంతో పట్టణ కేంద్రాలలో ప్రజలు, వ్యాపారవేత్తలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వైఫల్యంతో విద్యుత్తు ట్రాన్స్ఫారంలో, సబ్ స్టేషన్లు మరమ్మత్తులకు నిధులు కేటాయించకపోవడంతో విద్యుత్ కోతలు ఏర్పడుతుందని విద్యుత్ అధికారులు చెబుతున్నారన్నారు. ఒకవైపు రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు ఓట్లు వేసి గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన తర్వాత వారికి మొండి చేయి చూపటం దుర్మార్గమన్నారు ఇప్పటికే విద్యుత్తు అధికారులు రాష్ట్రవ్యాప్తంగా వివిధ రూపాలలో ఆందోళనలు చేసి ఈనెల 15వ తేదీన సమ్మెలోకి పోతున్నామని హెచ్చరించడం కూటమి ప్రభుత్వ చేతకానితనమని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 63600 మంది ఉద్యోగులు సమ్మెలోకి పోతుంటే విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు, కూటమి ప్రభుత్వం స్పందించకపోవడం హేయమైన చర్య అన్నారు. విద్యుత్ ఉద్యోగులు న్యాయమైన కోరికలైనా కాంట్రాక్ట్, లేబర్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులను విద్యుత్ సంస్థ (ఏపీఎస్డీసీఎల్) లో విలీనం చేయాలని విద్యుత్ ఉద్యోగుల పెన్షనర్లకు వారి కుటుంబ సభ్యులకు నగదు రహిత పరిమితమైన వైద్య సౌకర్యం కల్పించాలని జూనియర్ లైన్మెన్ గ్రేడ్ 2 ఎనర్జీ అసిస్టెంట్లకు పాత నిబంధనలు వర్తింపజేయాలని వారికి అసిస్టెంట్ లైన్మెన్ గా ప్రాధాన్యత ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న నాలుగు నెలల డి ఎ, డిఆర్ లను మంజూరు చేయాలని ఆటోమేటిక్




అడ్వాన్స్మెంట్ స్కీం ప్రకారము జీతం స్కేల్ రూపొందించాలని ఇంజనీరింగ్, డిగ్రీ కలిగిన జూనియర్ ఇంజనీర్లకు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ప్రమోషన్స్ లో ఒక ప్రత్యేకమైన అవకాశం కల్పించాలని 33/11కేవి విద్యుత్ సబ్స్టేషన్లను కాంట్రాక్టర్లకు ఇవ్వడం ఉపసంహరించుకోవాలని విద్యుత్ సంస్థలలో అన్ని విభాగాలలో ఖాళీలను భర్తీ చేయాలని పని ప్రమాణాల ప్రకారం అదనపు పోస్టులో మంజూరు చేయాలని విద్యుత్ సంస్థల్లో ఉన్న అన్ని ట్రైపిస్టులను బలోపేతం చేసి మూడు నెలలకు ఒకసారి ట్రస్ట్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని వివిధ డిమాండ్లతో కూడిన సమస్యలను పరిష్కరించి సమ్మెలోకి పోకుండా ప్రభుత్వం చూడాలన్నారు. విద్యుత్ బిల్లులు వేలాది రూపాయలు వసూలు చేస్తు నాణ్యమైన విద్యుత్ ఇవ్వకపోవడం బిల్లులు కట్టడం కొంత ఆలస్యమైనా అనౌన్స్మెంట్ చేసి నిర్ధాక్షణంగా కరెంటు తీసేయడం సరికాదన్నారు. ముఖ్యంగా పేదలు నివసించేటటువంటి ప్రాంతాలలో సరైన వీధిలైట్లు కరెంటు స్తంభాలు కూడా లేవని ఈ సమస్యలను పరిష్కరించకుండా ఏదో ఒక సమస్యతో కారణంతో విద్యుత్ కోతలు బద్వేలు పట్టణంలో ఎక్కువగా పెరిగాయరన్నారు. వెంటనే కూటమి ప్రభుత్వం కరెంటు సబ్స్టేషన్ల, మరమ్మత్తుకు , ట్రాన్స్ఫార్మలకు, స్తంభాలకు, వైర్లకు, నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు.

# రాజాసింగ్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయండి

**కాంగ్రెస్ పార్టీ నేతల డిమాండ్**



**కడప ఎద్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇస్లాం మహా ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా సొల్లల్లాహు అలైహి వాలి వసల్లం వారి ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా మతవిద్వేష వ్యాఖ్యలు చేసిన తెలంగాణ రాష్ట్ర శాసనసభ్యుడు రాజాసింగ్ శాసన సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, వైయస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగపు జిల్లా అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ కమాల్ బాషా సంయుక్తంగా డిమాండ్ చేశారు. కడప ప్రెస్ క్లబ్ లో ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ లో ఆర్ఎస్ఎస్ నిర్వహించిన ఓ సమావేశంలో ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రసంగిస్తూ మహా ప్రవక్త పట్ల అత్యంత మతవిద్వేషంతో ప్రసంగించాడని ఆవేదన వ్యక్తం చేశారు . గతంలో కూడా మహాప్రవక్త పట్ల, ఇస్లాం ,ముస్లింల పట్ల కూడా విద్వేషకర వ్యాఖ్యలు, ప్రసంగాలు చేశాడని విమర్శించారు. ఈ విధంగా వరుసగా నిత్య కృత్యంతో మతవిద్వేషాన్ని రెచ్చగొడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్ పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా వెంటనే రాజాసింగ్ ను అరెస్టు చేయాలని లేని పక్షంలో ముస్లింలంతా ఏకమై ఆందోళనలు చేపడతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే రాజాసింగ్ ఇస్లాం, ముస్లిం ,మహా ప్రవక్త పట్ల చేసిన మత విద్వేషకర వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంద న్నారు. ఇస్లాం మతం పట్ల భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ విద్వేషకర వ్యాఖ్యలు చేయడం సర్వసాధారణమైందని దుయ్యబెట్టారు. ప్రతి ముస్లిం అల్లా తర్వాత తమ మహా ప్రవక్తను ప్రాణం కంటే ఎక్కువగా ఆరాధిస్తాడని చెప్పారు. అయితే వరుసగా దుర్బుద్ధితో, ఉద్దేశ పూర్వకంగా ఎమ్మెల్యే రాజాసింగ్ ఇస్లాం, ముస్లింలను కించపరుస్తూ మాట్లాడటం దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మౌనం వహించడాన్ని తప్పుపట్టారు

# విద్యుత్ కాంట్రాక్ట్, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు జరిగే సమ్మెకు మద్దతు

**- సంస్థలో విలీనం చేసుకొని రెగ్యులర్ చేయాలి - యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు**

**బద్వేల్ మేజర్‌న్యూస్ :** విద్యుత్ కాంట్రాక్ట్, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 15 నుండి జరిగే సమ్మెకు మద్దతు ప్రకటిస్తామని సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గ శ్రేయస్సు కోసం, సంస్థ పరిరక్షణకై, కార్మిక, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు విద్యుత్ రంగంలో జరిగే సమ్మె కు మద్దతు తెలపండిఅని పిలుపునిచ్చారు.కేంద్ర కార్మిక సంఘాలకు, ప్రజా సంఘాలకు, ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ కార్మికులను సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేసేవరకు , వన్ ఇండస్ట్రీ వన్ సర్వీస్ రెగ్యులేషన్స్ ఇంప్లిమెంట్ చేసి గ్రేడ్.2కార్మికులకు న్యాయం చేయాలని , ఉద్యోగుల డి ఏ విడుదల చేయాలనీ, పాత పెన్షన్ పద్ధతిని పునరుద్ధరించే వరకుపోరాటాలుకొనసాగించాలని, కారుణ్య నియామకాల్లో జరుగుతున్న అన్యాయాన్ని నివారించాలని, నగదురహిత అపరిమిత మెడికల్ పాలసీని వర్తింపజేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ చేయాలని,నేరుగా వేతనాలు చెల్లించడం వల్ల విద్యుత్ సంస్థకు 192 కోట్ల భారం తగ్గుతుందని, తద్వారా వేతనాలలో వ్యత్యాసాన్ని నివారించవచ్చని, 2022 %జూతీఎ% అరియర్స్ చెల్లించవచ్చని, పీసిరేట్ వర్కర్లైన, ఎస్ పి ఎం స్టోర్స్ హమాలీలకు, మీటర్ రీడర్ లకు, పిసిఎలకు, ఎటిఎం, లాంటి అనేకమందికి ఉద్యోగ భద్రత, కనీస వేతనం చెల్లించవచ్చని , అర్హత కలిగిన ఉద్యోగులకు, జేఈ, జేఏ, కన్వర్షన్ ఇవ్వాలని, ఒకవైపు ధరలు పెరుగుతున్న పెండింగ్ డిఏ లు విడుదల చేయకపోవడం అన్యాయమని, విద్యుత్ యాజ



మాన్యం, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలు శాంతియుత వాతావరణంలో పరిష్కరించాలని లేని ఎడల అక్టోబర్ 15 నుండి జరిగే సమ్మెకు మా స్ట్రగుల్ కమిటీగా పూర్తిగా మద్దతు తెలియజేస్తున్నాం. అంతేకాక మేము సైతం సమ్మె కు సిద్ధంగా ఉన్నామని , దానికి పూర్తిగా యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలుపుతున్నాం. కార్మిక వర్గ శ్రేయస్సు, సమస్యల పరిష్కా రమయ్యే వరకు, ప్రైవేటీకరణ విధానాలనుండి సంస్థను రక్షించుకోవాలని , విద్యుత్ రంగాన్ని ప్రైవేటీకరించే బిల్లుకు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్రలో ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న కార్మిక ఉద్యోగులకు అందరికీ సంఘీభావం తెలిపారు. యుఇసిడబ్ల్యుయు సీఐటీయూ మైదుకూరు డివిజన్ కార్యదర్శి పి సి కొండయ్య, జిల్లా కమిటీ సభ్యులు నరసింహులు, బద్వేల్ సబ్డివిజన్ కార్యదర్శి అబ్దుల్ రహీం కమిటీ నాయకులు మురళీధర్ రెడ్డి నాయుడు ఓబులేసు వెంకటేష్ పాల్గొన్నారు.

# గంజాయి నిషేధిత మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం


**మైదుకూరు పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి**



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** గంజాయి, మద్యంతోపాటు నిషేధిత మత్తు పదార్థాల వాడకంపై దృష్టి సారించి, వాటిని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అలాంటివాటిని అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు పట్టణ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి హెచ్చరించారు. జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆదివారం మైదుకూరు పట్టణంలోని ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలు, గోడౌన్ లలో ఆయన తన సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ జిల్లాలో గంజాయి, ఇతర నిషేధిత మత్తు పదార్థాలను పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వివిధ ప్రాంతాల నుండి జిల్లాకు రవాణా జరగకుండా జిల్లా ఎస్.పి ప్రత్యేక చర్యలు చేపట్టారని. ఇందులో భాగంగా మైదుకూరులోని ఆర్.టి.సి బస్ స్టాండ్, ట్రాన్స్ పోర్ట్ కార్యాలయాలు, ప్రముఖ ఆన్ లైన్ మార్కెటింగ్ కంపెనీల గోడౌన్ లలో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. గంజాయి రవాణాకు పాల్పడినా, సహకరించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పార్సిళ్లలో ఎక్కడైనా గంజాయి ఆనవాళ్లను గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఇన్స్పెక్టర్ రమణారెడ్డి సూచించారు.

# ఎన్నికల హామీలో భాగంగా కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వాలి

**కడప ఎద్యుకేషన్ మేజర్‌న్యూస్ :** అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఈ నేడు కడప నగర ముఖ్య నాయకుల సమావేశం హొచ్చిమిన్ భవన్ నందు నిర్వహించడం జరిగింది, ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిపిఐ నగర కార్యదర్శి యన్.వెంకట శివ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 మాసాలు పైబడి అవుతున్న నిరుద్యోగ యువత పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదన్నారు. గత పది సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బ్లాక్ లాక్ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ పోస్టుల నియామకాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు తక్షణమే ఎస్సీ ఎస్టీ బ్లాక్ లాక్ పోస్టులను విడుదల చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న నేటికీ రాష్ట్ర విభజన హామీలు అమలు చేయకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు ఈనెల 16వ తేదీన కర్నూలు పర్యటనకు రావడం సిగ్గుచేటు అన్నారు. టెక్నాలజీ అంటే చంద్రబాబు, చంద్రబాబు అంటే టెక్నాలజీ అని చెప్పుకోవడం తప్ప రాష్ట్రానికి ఒక పరిశ్రమ తీసుకురాని ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ఎలా




నడుపుతుందని విమర్శించారు, ఎన్నికల ముందు సూపర్ సిక్స్ ప్రేయర్ తో ముందుకొచ్చిన చంద్రబాబు అధికారం రాగానే యువకుల పట్లా పెడచెవు పెట్టారన్నారు , విద్య ఆరోగ్యం ఉద్యోగం ప్రతి మనిషికి అవసరమన్నారు రాష్ట్రంలో సరైన జాబ్ క్యాలెండర్ నోటిఫికేషన్ విడుదల చేయలేదు రాష్ట్రంలోని టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టు భర్తీ చేయాలన్నారు, సరైన టైంలో ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి గా చంద్రబాబు 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె. వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి గా 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సి.గుర్రప్పయాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ నేపథ్యం లేని సాధారణ కుటుంబంలో పుట్టి విద్యార్థి దశ నుంచే చురుకైన ప్రతిభా పాటవాలు ప్రదర్శిస్తూ తన వంతు ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి ప్రవేశించి శాసనసభ్యుడిగా, రాష్ట్ర మంత్రిగా తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో సంక్షోభాలను తట్టుకుని సెప్టెంబర్ 1, 1995 న తొలిసారి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి గా బాధ్యతలు స్వీకరించి రాష్ట్రం యొక్క దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని అనేక సంస్కరణలు చేపట్టి హైదరాబాద్ ను ఐటీ హబ్ గా మార్చి హైటెక్ సిటీకి పునాది వేసి 2004 తర్వాత పదేళ్ల పాటు ప్రతిపక్షంలో వున్నా తెలుగుదేశం పార్టీని కంటికి రెప్పలా కాపాడు కుంటూ 2014లో విభజిత నవ్యాంధ్ర ప్రదేశ్ కు తొలి ముఖ్యమంత్రిగా అలాగే 2019 ఎన్నికల్లో ఓటమి, తీవ్ర నిర్బంధ పరిస్థితులు, అక్రమ అరెస్ట్ వంటి కఠినసవాళ్ళను ఎదుర్కొని 2024 లో అత్యంత ప్రజాదరణతో ఘనవిజయం సాధించి తిరిగి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించన రాజకీయ దార్శనికుడు, అవిశ్రాంత పోరాట యోధుడు, అభివృద్ధి కాముకుడు, నిరంతర శ్రామికుడు నారా చంద్రబాబునాయుడు అక్టోబర్ 10, 2025 నాటికి ముఖ్యమంత్రిగా 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని దక్షిణ భారతదేశంలోనే అరుదైన రికార్డుని స్వంతం చేసుకోవడం విశేషమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్యనిర్వహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, నందమూరి అభిమానులు డాక్టర్ మచ్చా నాగభూషణం, జి.యస్. చాంద్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోరీ కార్యక్రమం

### కొండూరు గ్రామంలో కార్యక్రమ నిర్వహణ - మండల అధ్యక్షుడు.. షేక్ మహబూబ్ బాషా



**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ :** కేంద్ర ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా తమ పనిని నిర్వర్తించి ఓటర్ల జాబితాలో లోపాలను అరికట్టాలని కాంగ్రెస్ పార్టీ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా కేంద్ర ఎన్నికల కమిషన్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కడప జిల్లా పెండ్లిమర్రి, మండలం కొండూరు గ్రామంలో ఓటు చోరీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో సంతకాల సేకరణ ఉద్యమం చేపట్టారు. సమాజం సక్రమంగా నడవాలంటే సక్రమమైన ఒక వ్యవస్థ అవసరమని ,అందులో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ మన దేశానికి అనుకూలంగా ఉంటుందని మన రాజ్యాంగ నిర్మాతలు మనకు పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ ను ఇచ్చారని అన్నారు. ఎన్నికలకు అవకతవకలు లేని సక్రమమైన ఓటర్ల జాబితా గుండె కాయ లాంటిదని పేర్కొన్నారు .దురదృష్టవశాత్తు ఓటరు జాబితా తప్పుల తడకగా తయారు అయిందని ,ఎన్నికల్లో డబ్బు పంపిణీ విచ్చలవిడిగా సాగుతోందని, సైక్లింగ్,రిగ్గింగ్, దొంగ ఓట్లు వేయడం పరిపాటి అయిందని దీనివలన ప్రజాస్వామ్యం అప హాస్యం పాలవుతుందని వారు ఆవేదన వెలిబుచ్చారు .బిజెపికి అనుకూలంగా లేని చోట్ల వ్యతిరేకంగా పడతాయని ఓటును ఓటరు జాబితాల నుండి తొలగించడం ,బిజెపికి అనుకూలంగా ఉంటుందని అనుకున్న చోట్ల భారీ స్థాయిలో దొంగ ఓట్లు చేర్పించడం పరిపాటి అయిందని కాంగ్రెస్ పెండ్లిమర్రి మండల అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా తెలిపారు.

# ఘనంగా మెగా ఉచిత వైద్య శిబిరం

### రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ అఫీషియల్ విజిట్

**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక గాంధీ రోడ్డులోని రోటరీ కంటి ఆస్పత్రి ఆవరణంలో రోటరీ క్లబ్ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ రోటరీ కంటి ఆసుపత్రి శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్స్ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం లో ఆదివారం 3160 రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఏం కే రవీంద్ర అఫీషియల్ విజిట్ లో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ సంస్థల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆసుపత్రి విశిష్టమైన సేవలు అందిస్తున్నదని రోటరీ అంటే సేవకు ప్రతిరూపమని నాలుగు దశాబ్దాలుగా పోలియో నిర్మూలనకు రోటరీ ఇంటర్నేషనల్ విశేషమైన కృషి కావిస్తున్నదని భారత దేశంలో పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలించబడినదని ముఖ్యంగా రోటరీ విద్యా వైద్యము పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తున్నదని ప్రతి ఒక్కరూ రోటరీ సేవలను వినియోగించుకోవాలని రోటరీ సహకారం అందించాలని పిలుపునిచ్చారు ఈ ఉచిత మెగా వైద్య శిబిరానికి సహకరించిన హోలీ స్టిక్ హాస్పిటల్స్ బృందాన్ని వంకధార నరసింహారావును రెగ్యులర్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ వారిని జాకీర్ అహమ్మద్ వి నాగశయనం పెళ్లిరోజు జరుపుకున్న పాలగిరి ఖాదర్ బాషా దంపతులను అభినందించారు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రెటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుపతయ్య సెక్రెటరీ బివి రాజు ట్రెజరర్ పి వరదరాజులు రొటీరియన్స్ అందరినీ చక్కటి కార్యక్రమాన్ని నిర్వహిoచినందుకు ఈ మూడు మాసాల వ్యవధిలోనే చాలా మంచి కార్యక్రమాలను నిర్వహించి సమాజానికి రోటరీ ప్రాముఖ్యతను తెలియజేస్తూ సమాజాన్ని రోటరీకి దగ్గరగా చేస్తూ రోటరీకి సమాజంలోకిగ విస్తృతపరుస్తున్నందుకు క్లబ్ నిర్వహణ చక్కగా ఉన్నందుకు సంతోషంగా ఉందని అభినందనలు తెలిపారు సిబిఐటి కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం సహకారంతో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి కృషితో సిబిఐటి నోవా రోటరాక్ట్ క్లబ్ ఈ సందర్భంగా ఏర్పాటు చేయడం అభినం దనీయమని కళాశాల యాజమాన్యానికి అధ్యాపక బృందానికి విద్యార్థులకు అభినందనలు తెలిపారు విద్యార్థులకు పిన్నులు ధరింపజేసి సిబిఐటి నోవా క్లబ్ ను ఆవిష్కరించారు పినాకిని జోన్ అసిస్టెంట్ గవర్నర్ కె.వి మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ ఉచిత మెగా వైద్య శిబిరం గవర్నర్ అఫీషియల్ విజిట్ సిబిఐటి నోవా క్లబ్ ఒకే రోజు



దిగ్విజయంగా నిర్వహించిన ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ మిడి టౌన్ రోటరీ క్లబ్ రోటరీ ట్రస్ట్ సహకరించిన ప్రతి ఒక్కరికి హార్దిక అభినందనలు తెలియజేశారు రోటరీ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో 256 మంది వైద్య సేవలు పొంది ఉచితంగా మందులు స్వీకరించారని ఇంతటి బృహతర కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంకే రవీంద్ర వేద దంపతులకు రొటీరియన్స్ అందరి పక్షాన కృతజ్ఞతలు తెలిపారు సిబిఐటి యాజమాన్యానికి అధ్యాపక బృందానికి నోవా క్లబ్ విద్యార్థులకు అభినందన చందనాలు అందజేశారు ఈ కార్యక్రమంలో గవర్నర్ సతీమణి రొటేరియన్ వేద రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోటా శివకుమార్ సెక్రటరీ ఎం వి ఎన్ ప్రభు ట్రెజరర్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి సెక్రటరీ షేక్ బాబా ట్రెజరర్ దొంతు బాలాజీ మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి తిరుపతయ్య సెక్రెటరీ బివి రాజు ట్రెజరర్ పోలంకి వరదరాజులు హోలీ స్టిక్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ నరసింహారావు పి ఆర్ ఓ ప్రతాప్ వైద్యులు సిబ్బంది రోటరీ కంటి ఆసుపత్రి వైద్యురాలు సిబ్బంది పి డి జి సాదు గోపాలకృష్ణ రొటేరియన్స్ కొవ్వూరు రమేష్ రెడ్డి ఎమ్ సూర్యనారాయణ రెడ్డి వంకధార నరసింహారావు కే మల్లికార్జున జాకీర్ అహ్మద్ మహమ్మద్ అయూబ్ ఖాన్ పాలగిరి ఖాదర్ భాషా కొవ్వూరు రవికుమార్ రెడ్డి గుర్రం రామకృష్ణ కే రాజకుమార్ జి శ్రీధర్ శర్మ బచ్చు కిరణ్ కుమార్ మాకం సురేష్ ఇన్నర్ వీల్ క్లబ్ సోదరీమణులు భూమిరెడ్డి భారతి మల్లెల లక్ష్మీ ప్రసన్న అనురాధ ఉషారాణి మనిశయన సిబిఐటి కళాశాల అధ్యాపకులు సిబిఐటి నోవా క్లబ్ విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపన్నహస్తం కోసం ఎదురుచూపులు



**అట్లూరు, మేజర్‌న్యూస్ :** అట్లూరు మండలం తంబళ్లగొంది గ్రామపంచాయతీ పరిధిలోని ఎర్రబల్లి గ్రామానికి చెందిన ఎర్రబల్లి రాజయ్య 38సం. రెండు నెలల క్రితం గుండె సంబంధిత వ్యాధితో మరణించాడు కుటుంబ పెద్ద మరణించడంతో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితిలో ఉంది కుటుంబ పోషణ కూడా దయనీయంగా మారింది రాజయ్య గత వైసిపి ప్రభుత్వంలో వాలంటీర్ గా గ్రామంలో సేవలందించాడు వైసిపి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనేవాడు అతడికి భార్య పెంచలమ్మ ఐదు సంవత్సరాల కొడుకు శ్రీకాంత్ ఉన్నారు ఉండటానికి ఇల్లు కూడా లేక తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నామని అటు ప్రభుత్వం నుండి సాయం కాని ఇటు వైసిపి నాయకులు పార్టీ గానీ పట్టించుకునే వారేలేరని భార్య పెంచలమ్మ తీవ్ర కన్నీటి పర్యంతమవుతోంది కుటుంబాన్ని ఆదుకోవాలని దాతలు ఎవరైనా సహాయం చేయాలని చేతులు జోడించి వేడుకుంటోంది

# సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యాస్పదం

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి

**పోరుమామిళ్ళ మేజర్‌న్యూస్ :** సూపర్ సిక్స్ హామీలు సూపర్ హిట్ అయ్యాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,కూటమి నాయకులు పదే పదే చెప్పడం హాస్యాస్పదమని రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. ఆదివారం పోరుమామిళ్ళలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలలో ప్రధానమైన హామీలు ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదన్నారు. నిరుద్యోగ యువతకు సంబంధించి ప్రతినెల నిరుద్యోగ భృతి కింద ఒక్కొక్కరికి మూడు వేల రూపాయలు ఇస్తామని చెప్పడం జరిగిందని,16 నెలలు అయినప్పటికీ ఇప్పటివరకు మూడు రూపాయలు ఇవ్వలేదు. రాష్ట్రంలో 20 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారు. ఈ విధంగా నిరుద్యోగ యువతను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని తులసి రెడ్డి విరుచుకుపడ్డారు. 19 ౦ 59 సంవత్సరాల మధ్య వయసులో ఉన్న ప్రతి ఆడబిడ్డకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని సూపర్ సిక్స్ హామీల్లో చెప్పబడింది .16నెలలు అయినప్పటికీ ఇంతవరకు 16 రూపాయలు ఇవ్వలేదు. రాష్ట్రంలో ఒక్క కోటి 80 లక్షల మంది ఈ వయసులో ఉన్న



ఆడబిడ్డలు ఉన్నారు. ఈ విధంగా ఆడబిడ్డలను కూటమి ప్రభుత్వం నమ్మించి మోసగించిందని తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఎస్సీ ,ఎస్టీ ,బిసి ,ముస్లిం మైనార్టీలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని చెప్పి ఇప్పటివరకు అతిగతి లేదన్నారు. రాష్ట్రంలో 17 లక్షల మంది అర్హులు ఉన్నారు. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టి వచ్చే నవంబర్ ఒకటో తారీకు నుంచి ప్రధానమైన ఈ మూడు హామీలను అమలు చేయాలని తులసి రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఈ సమావేశంలో పిసిసి సభ్యులు డాక్టర్ అన్వర్, ముజాహిద్,సలావుద్దీన్, రఫీ, ఇలియాస్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సనాతన ధర్మం, భగవద్గీత ప్రచారంలో ఇస్కాన్

### నగర సంకీర్తన పాదయాత్ర



**సింహాద్రిపురం, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు ఇస్కాన్ వారి సంకీర్తన రథంతో సనాతన ధర్మం, భగవద్గీత, భాగవతం గురించి వివరిస్తూ సింహాద్రిపురం పట్టణంలో ఆదివారం సంకీర్తన చేశారు. హరే రామ హరే కృష్ణ, కృష్ణ హరే హరే సంకీర్తనలతో భగవద్గీత పుస్తకాలను ప్రవచకులు పట్టుకుని పురవీధులలో తిరిగారు. ప్రత్యేక రథంతో సంక్తీరన చేశారు. సింహాద్రిపురంలో పూర్తికాగానే కొండాపురం మండలానికి వెళ్తున్నట్లు వారి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సనాతన ధర్మం గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరిలో శ్రీకృష్ణుడి లీలలను, ధర్మ ప్రచారాన్ని వివరిస్తూ ఈ సంకీర్తన కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అక్కడికి వచ్చిన భక్తులకు యాగంటి బాలకృష్ణారెడ్డి ప్రసాదం వితరణగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణదాసు ప్రభు, శ్రీ దాం దాస్ ప్రభు, సాక్షాత్తు నారాయణ ప్రభు, గోవింద ప్రభు రామదాసు ప్రభు , రామ మునిరెడ్డి ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న పులివెందుల డిఎస్పి మురళి నాయక్



**పులివెందుల, మేజర్‌న్యూస్ :** పులివెందుల డిఎస్పీ బి. మురళి నాయక్ ప్రమాదంలో గాయపడ్డ వారిని తన సొంత వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం అందించాలని అధికారులకు సూచించి తన మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళితే పులివెందుల వైకాపా నాయకుడు గంగాధర్ రెడ్డి వేంపల్లి పులివెందుల మార్గమధ్యంలోని గొందిపల్లి వద్ద వాహనం అదుపుతప్పి గాయపడగా వేంపల్లి పోలీస్ స్టేషన్ యొక్క రికార్డుల పరిశీలించి స్టేషన్ సందర్శన నిమిత్తం వెళ్లి వస్తున్న సమయంలో ప్రమాదాన్ని గమనించి తక్షణమే డిఎస్పీ బి. మురళి తమ అధికారిక వాహనాన్ని ఆపి, ప్రమాదంలో గాయపడిన వారిని స్వయంగా వారి వాహనంలో ఎక్కించి, పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ గాయపడినవారికి తక్షణ వైద్య సహాయం అందించేందుకు సంబంధిత వైద్య సిబ్బందికి డిఎస్పీ సూచనలు అందించి, అవసరమైన ప్రథమ చికిత్స అందించమని ఆదేశించారు. జరిగినటువంటి సంఘటన పట్ల త్వరితగతిన స్పందించి బాధితులకు సహాయ సహకారాలు అందించేందుకు డిఎస్పీ మురళి నాయక్ చేపట్టిన చర్యల పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు.

## గిరిజనుల అభ్యున్నతికి కృషి

### బంజారా సేవా సంఘం ఈసి సభ్యుడు బుక్కె రమేష్ నాయక్



**వేంపల్లె, మేజర్‌న్యూస్:** గిరిజనుల అభ్యున్నతికి కృషి చేస్తానని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఈసి సభ్యుడు బుక్కె రమేష్ నాయక్ అన్నారు. ఆదివారం విజయవాడలోని మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రాలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవాన్ని నిర్వహించారు. కడప జిల్లా, వేంపల్లె మండలంలోని బక్కన్నగారిపల్లి గ్రామానికి చెందిన రమేష్ నాయక్ రాష్ట్రస్థాయి ఈసి సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. తను చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పట్ల ఈ పదవి దక్కడంపై సంతోషాన్ని వ్యక్తపరిచారు. అందుకు ప్రోత్సాహం అందించిన గౌరవాధ్యక్షులు విశ్రాంత డిఐజి డీ.టి.నాయక్, చిన్నరాముడు(ఐఏఎస్), బద్దు నాయక్(ఐఆర్ఎస్), అధ్యక్షుడు చక్రి నాయక్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు. బంజారా సేవా సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు.

## ఎన్.ఎస్.ఎస్ క్యాంపులో ప్రజా చైతన్య కార్యక్రమాలు

### ఆత్మహత్యల నివారణ పై అవగాహన

### అంటువ్యాధుల రాకుండా ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన




**పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ :** యోగి వేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో యూనిట్-4, 7 వాలంటీర్లు పెండ్లిమర్రి మండలం ఇసుక పల్లి, మిట్టమీద పల్లెలో పలు ప్రజా చైతన్య కార్యక్రమాలు ఆదివారం నిర్వహించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. సునీత ఆధ్వర్యంలో ఇసుక పల్లి గ్రామంలో ప్రజలకు ఆరోగ్య జాగ్రత్తలు, అంటు వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ప్రోగ్రామ్ ఆఫీసర్ సైకాలజీ సహాచార్యులు డాక్టర్ కే లలిత ఆధ్వర్యంలో " ఆత్మహత్యల నివారణ పై మిట్టమీద పల్లె ప్రజలను, రైతులను చైతన్యపరిచారు. ఈ కార్యక్రమాలకు ముందుగా రెండు గ్రామాలలో ర్యాలీలు నిర్వహించి, స్వచ్ఛత కార్యక్రమాలను చేశారు. కార్యక్రమంలో అప్లైడ్ మ్యాథమెటిక్స్, సైకాలజీ, ఫుడ్ టెక్నాలజీ, బయోటెక్నాలజీ, ఫిజిక్స్ డేటా సైన్స్, హెచ్ఆర్ఎం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇస్కాన్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు




**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో వున్న ఇస్కాన్ మందిరంలో ఆదివారం జిల్లా వ్యాప్త వ్యాసరచన పోటీ జరిగింది. ఇందులో 300కు పైగా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ప్రొద్దుటూరు తో పాటు పోరుమామిళ్ల, కడప జమ్మలమడుగు, మైదుకూరు, ఎర్రగుంట్ల, పొట్లదుర్తి, చాపాడు వంటి ఎన్నో ప్రాంతాల నుండి విద్యార్థులు వచ్చి ఈ పోటీలో పాల్గొన్నారు. అనంతరం పాల్గొన్న విద్యార్థులకు ఆధ్యాత్మిక పుస్తకం, భోజన ప్రసాదం అందించారు.

## అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన- సీఐ విశ్వనాథ్ రెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్:** అనాధ శవానికి అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని సీఐ విశ్వనాథరెడ్డి చాటుకున్నారు. కంభం సురేష్ అనే వ్యక్తి తన ఆర్థిక పరిస్థితులు తన వ్యక్తిగత కారణాల రిత్య ఈనెల 10వ తేదీన ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ సభ్యులు ఎవరు రాకపోవడంతో ఆదివారం మేఐహెల్ప్‌యు సహకారంతో అనాధ శవానికి అంత్యక్రియలు సిఐ విశ్వనాథరెడ్డి సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ అంత్యక్రియలో ఏఎస్ఐ గురు శంకర్ రెడ్డి కానిస్టేబుల్ మునేంద్రతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

## లింగాలలో వాహన తనిఖీలు



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఐ. అనిల్ కుమార్ వాహనతనిఖీలు నిర్వహించారు. ప్రతిఒక్క వాహనదారుడు వెహికల్ పత్రాలు కలిగి ఉండాలని వాహనం నడిపేవారు లైసెన్స్ తోపాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం ముఖ్యమని ఎస్.ఐ. తెలిపారు. 18 సంవత్సరాలు నిండినవారై వెహికల్ నడపాలి, ఇలా నిబంధనలు కలిగి ఉండాలని ఆయన అన్నారు. వెహికల్ లైసెన్స్ కానీ, బండి పత్రాలు గాని, హెల్మెట్ కానీ, లేని వారిపై జరిమానాలు తప్పనిసరిగా విధించినట్టు ఎస్.ఐ. అనిల్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శాంతియుతకు ప్రతి ఒక్కరూ సహకరించాలి -సీఐ విశ్వనాథరెడ్డి



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** గ్రామంలో శాంతియుతకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎర్రగుంట్ల అర్బన్ సీఐ విశ్వనాథరెడ్డి అన్నారు. మండల పరిదిలోని సి కేటగిరీ ఫ్యాక్షన్ గ్రామమైన వై.కోడూరు గ్రామాన్ని సందర్శించి రాత్రి బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గతంలో ఉన్న పాత కక్షలు గొడవలు మనసులో పెట్టుకొని తోటి స్నేహితులు రక్తసంబంధీకులు ఇరుగుపొరుగు వారితో క్షణికావేశంలో ఘర్షణ పడటం తగదని అన్నారు. ఆవేశాన్ని అదుపులో పెట్టుకోగలిగితే ఎలాంటి అనర్థాలు జరుగవని సూచించారు. మీలో మార్పు వస్తే మొదటగా మీ కుటుంబమే బాగుపడుతుందని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగమురళి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు సహాయం చేయడం చేతకాకనే మాజీ ఎమ్మెల్యే పైన విమర్శలు

### మైదుకూరు పట్టణ అధ్యక్షులు లింగన్న



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** రైతులకు సహాయం చేయడం చేతకాకనే మాజీ ఎమ్మెల్యే మీద మార్కెట్ యార్డ్ చైర్మన్ విమర్శలు చేస్తున్నారని మైదుకూరు వైస్సార్సీపీ పట్టణ అధ్యక్షులు కె.సి. లింగన్న అన్నారు. ఆదివారం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాట్లాడిన మాటలు అతని చేతకాని తనానికి నిదర్శనం అన్నారు .వైస్సార్ పార్టీ కార్యాలయంలో ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపీ రవీంద్ర మాట్లాడిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. మార్కెట్ యార్డ్ లో ఉల్లి కొనుగోలు చేస్తామని బోర్డు పెట్టి ఎందుకు కొనకుండా రైతులకు మోసం చేసారో చేప్పాలన్నారు. కర్నూల్ జిల్లాలో కుడా రైతులు పెద్ద బళ్లారి ఉల్లి వేశారని వారికీ ఇస్తున్న పరిహారం కడప జిల్లా రైతులకు కూటమి నాయకులు ఇప్పించలేక పోతున్నారన్నారు. స్వయానా కలెక్టర్ వచ్చి ఉల్లి కొనుగోలు చేస్తామని చెప్పి అసలు పట్టించుకోకపోవడం నిజంకాదా అని ప్రశ్నించారు. స్వర్గీయ ఎన్టీ రామారావు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం కృష్ణుడుగా,రాముడుగా ఆయనను ప్రజలు చూస్తారని అలాంటి వ్యక్తి విగ్రహాన్ని మురికి కాలువ పైన పెట్టడం దాన్ని సమర్థించుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. అటువంటి నేత విగ్రహాన్ని మంచి ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు చేయాలన్నది మా నాయకుడు ఉద్దేశ్యమని తెలిపారు. మైదుకూరు మున్సిపాలిటీ లో నాలుగు విగ్రహాలు పెట్టి స్తంభాలకు లైట్లు వేస్తే అభివృద్ధి చెందినట్లేనా చెప్పాలని అభివృద్ధి అంటే ఇదేనా అని,అభివృద్ధి సంక్షేమం రైతు శ్రేయస్సు అంటేనే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే జరిగిందని ప్రజలే చెబుతారన్నారు. కర్నూలు జిల్లా నాయకులు వారి రైతుల పక్షాన నిలబడి పరిహారం తెప్పించు కున్నప్పుడు మీరు ఎందుకు తెప్పియ్యలేకున్నారో తెలపాలన్నారు. ఈ క్రాప్ నమోదు ముగిసిన తర్వాత రైతులకు పరిహారం అందిస్తామని కలెక్టర్ తో స్టేట్ మెంట్ ఇప్పియ్యగలరా అని ప్రశ్నించారు. 950కోట్ల రూపాయలతో మైదుకూరు అభివృద్ధి చేశామన్నారు ఆధారాలు చూపించాలని కోరారు. ప్రజలకు మేలు చేయండి సహకరిస్తాము. మేలు చేయకుంటే ప్రజల తరుపున పోరాడటానికి వైస్సార్సీపీ సిద్ధం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ వైస్ చైర్మన్ షరీఫ్, మూలే భరత్ రెడ్డి పాల్గొన్నారు.

# సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్‌పై దాడి చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలి

### ఎమ్మార్పీఎస్ మండల నాయకుల డిమాండ్



**కలసపాడు, మేజర్‌న్యూస్ :**అత్యున్నత న్యాయస్థానంలో చీఫ్ జస్టిస్‌గా విధులు నిర్వహిస్తున్న చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయి పై దాడికి పాల్పడిన దుర్మార్గుడిని కఠినంగా శిక్షించాలని కలసపాడు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల అధ్యక్షుడు తిమోతి ప్రధాన కార్యదర్శి గుడిమే రామ్మోహన్ లు డిమాండ్ చేశారు. ఆదివారం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు గుండాల ఈశ్వరయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ కడప జిల్లా అధ్యక్షుడు మానికింది వెంకటేష్ మాదిగ, రాష్ట్ర నాయకులుజిల్లా అధ్యక్షులు మాతయ్య మాదిగ జాతి నాయకులు నాయకులు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానంలో విధులు నిర్వహిస్తున్న జస్టిస్ గవాయి దాడి చేసిన దుండగుడి వెనుక ఉన్నటువంటి వ్యక్తులు లేదా వ్యవస్థల ను గుర్తించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా జరగనటువంటి చర్యలను భారతదేశంలో ధర్మం ముసుగులో అధర్మ వాదులైన అగ్రకులాల వారి అండదండ లతో అత్యున్నత న్యాయ సభలో దాడి చేసిన దుండగుడి వెనుక ఉన్న ఉన్మాదులనువెంటనే గుర్తించి మొదటగా ఈ ఉన్మాదికి ఈ దురాగతానికి పాల్పడటానికి ప్రోత్సహించి ఉద్దేశపూర్వకంగా దళితులపై వివక్ష చూపుతున్న అగ్రకుల రాక్షసుల సమూహాల పై వెంటనే శిక్షించాలని వారు అన్నారు.

## ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయండి

**పులివెందుల, మేజర్‌న్యూస్ :** నకిలీ మద్యం వంటి చర్యలను ప్రోత్సహిస్తున్న కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తెలుగుదేశం ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలాగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారుచేసి ప్రజల ప్రాణాలని హరిస్తున్నటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం పులివెందుల పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి సెంట్రల్ బోలేవార్డ్ మీదుగా మునిసిపల్ ఆఫీస్‌కి ఎదురుగా ఉన్న మినీ సెక్రటేరియట్ నందు గల ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, అనంతరం ఎక్సైజ్ సిఐకి వినతి పత్రం అందించడం జరుగుతుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## దాత సహకారంతో సిమెంట్ బెంచీలు ఏర్పాటు



**కలసపాడు, మేజర్‌న్యూస్:** గతంలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాలు, పాఠశాలల వద్ద 21 సిమెంట్ బెంచీలు వేయించిన. ఎస్‌టియు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత- ఎస్.వి. సత్యనారాయణ ఆదివారం సామాజిక సేవలో భాగంగా కలసపాడులోని అభయాంజనేయ స్వామి గుడివద్ద,శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ గుడి వద్ద,తాటిచెర్ల మోటు శ్రీలక్ష్మీ నరసింహస్వామి గుడి వద్ద సుమారుగా 61000రూపాయల ఖర్చుతో 15 సిమెంట్ బెంచీలు వేయించినందులకు ఎస్.వి. సత్యనారాయణకు ప్రజలు,గ్రామస్తులు అభినందనలు తెలిపారు.




# ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ

### ఏర్పాట్లు చేసిన వై.వి.యూ అధికారులు



**పెండ్లిమర్రి, వైవియూ, మేజర్‌న్యూస్ :** హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ సీనియర్ ప్రొఫెసర్ బెల్లంకొండ రాజ శేఖర్, కడపలోని యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ గా సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆచార్య రాజశేఖర్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో బి.టెక్., బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఉస్మానియా విశ్వవిద్యాలయం), సైకాలజీ (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం), విద్య (ఇగ్నో) మరియు డేటా సైన్స్, ఇంజనీరింగ్ (బిట్స్ పిలాని, 2025)లలో నాలుగు మాస్టర్స్ డిగ్రీలు పొందారు. మేనేజ్‌మెంట్ (కాకతీయ విశ్వవిద్యాలయం, 2002), సైకాలజీ (శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం, 2014), ఎడ్యుకేషన్ (డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ విశ్వవిద్యాలయం, 2023) వంటి మూడు డాక్టోరల్ (పీహెచ్డీ) డిగ్రీ లను అందుకున్నారు. ఆయన విద్యా ప్రయాణం మేధోపరమైన ఉత్సుకత, జీవితకాల అభ్యాసానికి నిదర్శనం. 1999లో బెల్లంకొండ రాజ శేఖర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో చేరారు. అప్పటి నుండి స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్‌కు మూలస్తంభంగా మారారు, ఇది భారతదేశంలోని ప్రధాన మేనేజ్‌మెంట్ విద్య కేంద్రాలలో ఒకటిగా ఆశాఖ వృద్ధికి అవిరళ కృషి చేశారు.ఆచార్య రాజశేఖర్ హైదరాబాద్ విశ్వవిద్యాలయం లో ప్రో-వైస్-ఛాన్సలర్, రిజిస్ట్రార్ గా, స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ డీన్, స్టూడెంట్స్ వెల్ఫేర్ డీన్, చీఫ్ వార్డెన్, విద్య, విద్యా సాంకేతిక విభాగం అధిపతిగా, ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ (ఐక్యూఏసీ) డైరెక్టర్ వంటి అనేక కీలక పదవులను నిర్వహించారు. ఆహార భద్రత, నాణ్యత నిర్వహణపై అనేక పుస్తకాలను రచించారు, సహ-సంపాదకీయం చేశారు. ప్రసిద్ధ జర్నల్స్‌లో 70 కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన మార్గదర్శకత్వంలో 22 మంది పరిశోధకులు డాక్టరేట్లనందుకున్నారు. ప్రస్తుతం మరో ఎనిమిది మంది స్కాలర్లు ఆయన వద్ద పరిశోధకులుగా ఉన్నారు. భవిష్యత్ పరిశోధకులను, విద్యావేత్తలను పెంపొందించడంలో ఆయన లోతైన నిబద్ధతకు తార్కాణం. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ కోసం పథకాలు, సిలబస్‌ల రూపకల్పన లో కీలకపాత్ర పోషించారు. విద్యా రంగంలో జాతీయంగా, ప్రపంచవ్యాప్తంగా కృషి చేశారు. భారత ప్రభుత్వ స్వయం పోర్టల్‌లో సోషల్ సైన్సెస్ కోసం పరిశోధనా పద్ధతి అలానే సోషల్ సైన్సెస్ ఉపాధ్యాయుల కోసం డేటా విశ్లేషణపై రెండు జాతీయ (మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కోర్స్(ఎంవోవోసీ)) కార్యక్రమాలను (ఏఆర్పీఐటీ)ను విజయవంతంగా సమన్వయం చేశారు. స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ గా, బిజినెస్ అనలిటిక్స్‌లో ఎంబీఏ ప్రోగ్రామ్‌ను ప్రారంభించడంలో చోదక శక్తిగా ఉన్నారు. ఇది దేశంలోనే మొట్టమొదటిది - మేనేజ్‌మెంట్ విద్యలో కొత్త ప్రమాణాలను నెలకొల్పడం, అభివృద్ధి చెందుతున్న పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా విద్యార్థులలో విద్యా అభ్యాసాన్ని పెంపొందిస్తుంది. ఆయన 20 ఏళ్ల కు పైగా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ లోని సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అండ్ వర్చువల్ లెర్నింగ్ అందించే డిప్లొమా ఇన్ బిజినెస్ మేనేజ్‌మెంట్‌ను సమన్వయం చేశారు, దేశవ్యాప్తంగా వేలాది మంది అభ్యాసకులను ప్రభావితం చేశారు. కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సింగపూర్‌లోని నాన్యాంగ్ టెక్నలాజికల్ యూనివర్సిటీలలో విద్యా మంత్రిత్వ శాఖ (గతంలో ఎన్ హెచ్ ఆర్ డి) లీడర్‌షిప్ ఫర్ అకాడెమీషియన్స్ ప్రోగ్రామ్ (ఎల్ఈఏపీ)లో ఆయన భాగమయ్యారు. తరువాత ఈయన యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాదు లో ఎల్ఈఏపీ కి అసోసియేట్ కోఆర్డినేటర్‌గా పనిచేశారు. ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లోని మోనాష్ విశ్వవిద్యాలయంలో "టాప్ 100 విశ్వవిద్యాలయంగా మారడం" అనే వారం రోజుల అధునాతన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యాడు, ఇది ఉన్నత విద్యలో ఒక విశిష్ట స్థానం పొందడం గా చెప్పవచ్చు విద్యా రంగానికి ఆయన చేసిన విశేష కృషికి గుర్తింపుగా, 2020లో హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) స్థాపించిన విద్యావేత్తల ఎక్సలెన్స్ అవార్డుకు ప్రొఫెసర్ శేఖర్ మొదటి గ్రహీత. విద్యా రంగానికి అతీతంగా, ఆయన దశాబ్ద కాలంగా తెలుగు దినపత్రిక ఈనాడులో తన దీర్ఘకాల కెరీర్ కౌన్సెలింగ్ కాలమ్ 'ప్రశ్నలు మరియు సమాధానాలు' ద్వారా సమాజానికి సేవ చేస్తున్నారు, వేలాది మంది విద్యార్థులు, యువ ఔత్సాహికులకు విద్యా మరియు కెరీర్ ఎంపికలపై మార్గనిర్దేశం చేస్తున్నారు.యోగి వేమన్న విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ రాజశేఖర్ నియామకం ఒక ఉత్తేజకరమైన నూతన అధ్యాయానికి నాందిగా చెప్పవచ్చు. ఆయన బహుముఖ నైపుణ్యం, దార్శనిక విధానం వైవియు విద్యా , పరిశోధన కొత్త ఉత్సాహాన్ని తీసుకువస్తాయని విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యార్థులు, స్కాలర్లు భావిస్తున్నారు. ఈ మేరకు నూతన వైస్ ఛాన్సర్ కు స్వాగతం పలుకుతూ ఏర్పాట్లు చేశారు.

# ఏబిసిడబ్ల్యూఓ కృష్ణయ్య ఆస్తులపై విచారణ జరపాలి

### ఆర్ఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షుడు కొండయ్య




**కడప ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** కడప నగరంలోని స్థానిక రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ ఆర్ ఎస్ యు కార్యాలయంలో ప్రొద్దుటూరు ఏబిసి డబ్ల్యూఓ కృష్ణయ్య ఆస్తులపై సమగ్ర విచారణ జరపాలని విలేకరుల సమావేశం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ సాధారణ హెచ్‌డబ్ల్యుఓగా మొదలైన జీవితం నాటినుండి నేటి వరకు అనేక అవినీతి. అక్రమాలకు పాల్పడుతూ హెచ్‌డబ్ల్యుఓగా ఉన్నప్పుడు మాన్యువల్ హాజరు వేసుకొని అనేక రూపంలో ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖలో డబ్బులు స్వాహా చేశారని ఆరోపణలు ఉన్నాయన్నారు. ఏ బి సి డబ్ల్యూఓ గా ప్రమోషన్ వచ్చినప్పటినుండి కృష్ణయ్య ధనార్జనే ధ్యేయంగా హెచ్‌డబ్ల్యుఓల దగ్గర నుంచి వేలాది రూపాయలు లంచాల రూపంలో తీసుకుంటూ ప్రతినెల 10శాతం నుండి 15శాతం పర్సెంట్ వరకు డబ్బులు వసూలు చేస్తున్న కూడా బీసీ సంక్షేమ శాఖ ఉన్నత అధికారులు మటుకు చూసి చూడనట్టు వ్యవహరించడం చాలా బాధాకరమైన విషయం. హెచ్‌డబ్ల్యుఓలు డబ్బులు ఇవ్వాలంటే విద్యార్థుల పొట్ట కొట్టి మెనూ పాటించకుండా అక్కడ వచ్చిన సొమ్మును లంచాల రూపంలో వీళ్లకు ఇచ్చే పరిస్థితి ఉందని, ఈ మధ్యకాలంలో లంచం ఇవ్వలేదని కారణంతో ఒక హెచ్‌డబ్ల్యుఓను బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి సస్పెండ్ చేశారనే ఆరోపణ జిల్లాలో వినిపిస్తుందని ఆయన అన్నారు. జిల్లా ఆఫీసర్లకు కృష్ణయ్య ఏ మధ్యవర్తిగా ఉండి జిల్లాలో ఎక్కడన్నా సమస్య వచ్చితే ఆ సమస్య పరిష్కరిస్తానని చెప్పి జిల్లా అధికారులకు డబ్బులు ఇప్పిస్తున్నాడని ఆరోపణ తీవ్రంగా జిల్లాలో జరుగుతా ఉందని, కావున వెంటనే బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ, డైరెక్టర్ స్పందించి అవినీతికి పాల్పడుతున్న కృష్ణయ్యను సస్పెండ్ చేయాలన్నారు. విద్యార్థులకు పోషకాహారం అందాలంటే ఇలాంటి అవినీతిపరులు ఉండకూడదన్నారు. త్వరలో బీసీ సంక్షేమ శాఖ అవినీతి అధికారులపై మంత్రి సవితమ్మ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కార సాధన కోసం పోరాడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కడప నగర అధ్యక్షుడు గురు మోహన్ యాదవ్. సునీల్. భాష. తదితరులు పాల్గొన్నారు.

# గుణకణపల్లిలో కరెంట్ షాక్‌తో వ్యక్తి మృతి

లింగాల,మేజర్‌న్యూస్: లింగాల మండలంలో ని గుణగనపల్లి గ్రామానికి చెందిన కోమెర వెంకట రాముడు కుమారుడు సురేష్ (30) కులం వడ్డెర ఇతని భార్య వెంకటేశ్వరమ్మ, ఆమె హ్యాండీక్యాప్, వీరికి కూతురు వరలక్ష్మి (5) అను ఎస్సై అనిల్ కుమార్ సమాచారం మేరకు అతను ఆదివారం సాయంత్రం సుమారు 6:30 గంటల సమయంలో గునకనపల్లి గ్రామానికి చెందిన దేరంగుల వెంకట రాముడు యొక్క పొలంలోని ట్రాన్స్ఫార్మర్ రిపేర్ నిమిత్తం వెళ్ళగా ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్టు తెలిపారు. ఎస్ఐ తెలిపారు. ఆ గ్రామంలో ఒక్కసారిగా విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి బంధువులు అతని భార్య హ్యాండీక్యాప్డ్, కూతురు ఐదు సంవత్సరాల పాప ఆ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆ గ్రామస్తులు అన్నారు.

